# మా పెళ్లి విందుకు రండి

## మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట



న్యూఢిల్లీ : గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం..

తరువాయి 2లో


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 28, 2026 | సంపుటి - 20 | సంచిక 170 | వెల - 4రూ | పేజీలు - 12

pubilshed -vijayawada,cerculated vishaka patnam,thirupathi


# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

- సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన
- ఉద్యానపంటలతో రాయలసీమకు ఆదాయాభివృద్ధి
- గత ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయరంగం నష్టం
- వ్యవసాయ బడ్జెట్‌పై చర్చలో సిఎం చంద్రబాబు



అమరావతి : జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్ట పోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

తరువాయి 2లో

# పోలవరం ఎడమకాలువకు గతంలో పైసా వెచ్చించలేదు

### కూటమి అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు ఖర్చు

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

అధికారంలోకి వచ్చాక రూ.1,200 కోట్లు

ఏడాదిలోనే ఎడమ కాలువ పనులను అమరావతి : ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తమ ప్రభుత్వం ఖర్చు చేసినట్టు వెల్లడించారు. ఈ పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

2లో



## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

### పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

### రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు.

2లో

# యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

### 12వ రోజుకు చేరుకున్న ఎపి అసెంబ్లీ సమావేశాలు

### వాట్సాప్ ద్వారా 943 రకాల సేవలు అందిస్తున్నాం

### ప్రశ్నోత్తరాల సమయంలో సభలో లోకేశ్ వెల్లడి



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రశ్నోత్తరాలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారుఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. . వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు. ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు.

2లో



2

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల
- గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్లు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.



2

## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

- మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా
- నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది
- నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు
- కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్



2

## న్యాయవ్యవస్థపై నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

హైదరాబాద్ : న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు.

# అభియోగాలే తప్ప ఆధారాలేవీ

**ఢిల్లీ మద్యం కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు**

- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత
- హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి

*ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవితకు భారీ ఊరట లభించింది.*



న్యూఢిల్లీ : మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది.

తరువాయి 2లో



# లొంగిన మావోయిస్టులకు అండ

### రివార్డులు త్వరగా అందచేస్తాం

**లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ** 2లో

హైదారాబాద్ : మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. లొంగిపోయిన మావో యిస్టుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌పై ఓవర్ పనులు ప్రారంభం

### ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు

### పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్



హైదరాబాద్ : బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్, ఏడు అండర్ పాసుల నిర్మాణం

2లో



# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

### బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

### జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు

### జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్, మంత్రి పొన్నం

హైదరాబాద్ : దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు. సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపా లపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు.

2లో



# అభియోగాలే తప్ప ఆధారాలేవీ

ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది.వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట

ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## న్యాయవ్యవస్థపై నమ్మకం నిలబడింది

తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷–గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

## పోలవరం ఎడమ కాలువకు గతంలో పైసా వెచ్చించలేదు

ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌పై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు సరఫరా చేయడమే లక్ష్యమని వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు అందించాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందని మంత్రి చెప్పారు. ప్రస్తుత బ్జడెట్‌లో పేజ్-1, పేజ్-2 పనుల కోసం రూ.600 కోట్లు కేటాయించామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని మిగతా ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించామని తెలిపారు. రమణయ్యపేట ఛానల్ ఆక్రమణలపై ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రమణయ్యపేట కాలువ ఆక్రమణలు కాకినాడ రూరల్ మండలం గుండా వెళ్తున్నట్టు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే నిర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు 84 ఆక్రమణలు జరిగాయని గుర్తించినట్లు చెప్పారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకుని ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొన్ని చోట్ల ఇరిగేషన్ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చాలని కోరుతున్నారన్నారు. అలా చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. డ్రైనేజి వ్యవస్థను ప్రక్షాళన చేయడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతంలో డ్రైనేజి వ్యవస్థ, ఇరిగేషన్ కెనాల్‌లను మున్సిపాలిటీకి అప్పగించాలా, ఇరిగేషన్ చేయాలా అనే అంశంపై సందిగ్ధం నెలకొందని, దీనిపై సమీక్ష చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

### యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. వేగంగా స్పందించడం, రసీదులు తక్షణమే అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సభ్యులు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలన్నారు. మనమిత్ర 2.0ను త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి లోకేశ్ సభలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో రోజువారీ వేతనాలు, ఎన్ఎంఆర్ ఉద్యోగుల వేతనాలపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రశ్నలేవనెత్తారు. వైసీపీ హయాంలో ఉద్యోగుల కేటగిరి మారుస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. చిన్నస్థాయి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సభలో కోరారు. మరో ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా యూనివర్సిటీని అప్పటి వీసీ ప్రసాద్ రెడ్డి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారని, యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానం ఇస్తూ.. వైసీపీ హయాంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం దేశ స్థాయి ర్యాంకింగ్స్‌లో 72వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టాప్ 10 స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. యూనివర్సిటీ వందేళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలన్నింటినీ భ్రష్టు పట్టించారని మంత్రి ఆరోపించారు. యూనివర్సిటీలలో అన్ని రకాల ఉద్యోగులపై ఆడిట్ జరుగుతోందని లోకేశ్ వెల్లడించారు. ఆడిట్ పూర్తి చేసిన తర్వాత పదోన్నతులు, నియామకాలు, పర్మినెంట్ చేయడంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి అక్రమాలపై విజిలెన్స్ విచారణ ముమ్మరం చేస్తామని మంత్రి లోకేశ్ తెలియజేశారు.

## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

## అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి

ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్తిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్తిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్ఠించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷భిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు.సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.

## లొంగిన మావోయిస్టులకు అండ

చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
KANDUKUR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
30.05.2026 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D.No.18-5-25,
Beside SBI, Near RTC Bus Stand,
Kandukur, Prakasam District,
Andhra Pradesh State, Pin – 523105.
Phone No - 08598224056,
09188903358, 08138910710.
Email id : mgkan805@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## పాలసీల్లో గందరగోళం

**45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య**

**ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 : ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడా, అమెరికా, బ్రిటన్‌లో వీసా విధానంలో మార్పులు, రాజకీయ పరిస్థితులు వీసా దరఖాస్తులు తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అమెరికాలో చదువుకోవాలనుకునే మన దేశ విద్యార్థులకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు కష్టాలు తెచ్చిపెడుతున్న సంగతి తెలిసిందే. వీసా రూల్స్?ను కఠినతరం చేయడం, వలస చట్టాలకు ట్రంప్?పదును పెట్టడంతో అక్కడ చదువుకోవాలనుకునే వారికి ఈ నిర్ణయాలు తలనొప్పిగా మారాయి. గతంలో ఎన్నడూ లేనంతగా విద్యార్థుల వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసా వచ్చినవాళ్లు అక్కడ చదువుకుందామని అనుకున్నా.. ఆ చదువుల ఖర్చు తడిసి మోపెడవుతున్నది. ఇటు పార్ట్? టైం జాబ్?లు చేసుకోవడానికీ అవకాశాలు లేకుండా పోతుండడంతో అమెరికా మీద స్టూడెంట్స్? ఆశలు వదిలేసుకుంటున్నారు. ఆ దేశానికి బదులు ఇతర దేశాలపై ఆసక్తి చూపిస్తున్నారు. అమెరికాలో ఫీజులు కూడా భారంగా మారుతున్నాయి. గత ఐదేండ్లతో పోలిస్తే అక్కడ చదువుల ఖర్చులు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం ప్రైవేట్?వర్సిటీల్లో చదవాలంటే రూ.40 లక్షల దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నది. గతంలో రూ.25 లక్షల వరకు ఖర్చయ్యేది. ప్రభుత్వ వర్సిటీల్లో చదివేందుకు రూ.17 లక్షల దాకా ప్రస్తుతం ఖర్చు చేయాల్సిన పరిస్థితులున్నాయని, గతంలో అందులో సగమే ఉండేదని స్టూడెంట్స్ చెబుతున్నారు. ఇప్పుడు తిండి తిప్పలు, ఇతరత్రా ఖర్చులకూ ఏటా రూ.12 లక్షలు, హెల్త్? ఇన్సూరెన్స్?కు మరో రూ.లక్షన్నర దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నదని అంటున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

## లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్
## కెటిఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి27 : ఢిల్లీ మద్యం కేసు కారణంగానే బిఆర్ఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆర్ఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణిలి పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

# సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

## ఒకరోజు పెన్షన్ మొత్తం 2.80 లక్షలు సేకరణ
## మంత్రి జూపల్లి చేతుల మీదుగా కుటుంబానికి అందచేత

హైదరాబాద్,ఫిబ్రవరి27 : విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల వెంట పర్యాటకులకు సమాచారం అందించే సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు విష్ణు స్వరూప్ రెడ్డి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సౌమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

## హౌజింగ్ బోర్డు కాలనీలో వేలం వెర్రి

హైదరాబాద్,ఫిబ్రవరి27 : హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన హౌసింగ్ బోర్డు వేలం మరోసారి రికార్డు సృష్టించింది. ఈ వేలంలో గజం భూమి ధర రూ.2.65 లక్షలకు చేరుకోవడం రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనంగా మారింది. భారీ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనడంతో ప్లాట్లు, ప్లాట్లకు ఊహించని స్థాయిలో ధరలు నమోదయ్యాయి. ఈ వేలం ద్వారా మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం హౌసింగ్ బోర్డుకు లభించింది. ఇది నగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉన్న భారీ డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఈ వేలంలో ఓపెన్ ప్లాట్లకు భారీ పోటీ నెలకొంది. కనీస అప్‌సెట్ ధర గజానికి రూ.1.30 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో గజం ధర రూ.2.65 లక్షలకు చేరింది. ఇది ఆ ప్రాంతంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధరగా అధికారులు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న ప్రాధాన్యం, అభివృద్ధి చెందిన మౌలిక వసతులు, మెట్రో, రహదారి సౌకర్యాలు ఈ ధరలు పెరగడానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఈ వేలంలో మొత్తం 40 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. ప్రతి ప్లాట్, పఎ÷-లాట్ కోసం తీవ్రమైన పోటీ జరిగింది. ముఖ్యంగా ఫేజ్?1, ఫేజ్?2లోని ధర్మారెడ్డి కాలనీలో ఉన్న 4 ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్ పలికింది. ప్లాట్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో బిడ్డర్లు అధిక ధరలకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. ఇది ఆ ప్రాంతంలో పెట్టుబడులకు ఉన్న ఆకర్షణను సూచిస్తోంది. ఫేజ్15లోని సంపూర్ణం అపార్ట్‌మెంట్‌లో ఉన్న 8 ఎ÷-లాట్లను కూడా ఈ వేలంలో విక్రయించారు. 1400 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఎ÷-లాట్ గరిష్ఠంగా రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ ఎ÷-లాట్లకు అప్‌సెట్ ధర రూ.90 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల పోటీ కారణంగా ధరలు గణనీయంగా పెరిగాయి. అన్ని ప్లాట్ల అప్‌సెట్ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించటం విశేషం. ఈ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా నిలిచింది. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న డిమాండ్‌ను ఈ వేలం మరోసారి నిరూపించింది. హైదరాబాద్‌లో భూమి, ఎ÷-లాట్ల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ హైదరాబాద్‌లో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒకటి. మెట్రో రైలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్ వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతానికి భారీ డిమాండ్ ఉంది. ఇలాంటి వేలం పాటలు భవిష్యత్తులో కూడా కొనసాగితే, భూమి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

# అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

## బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా
## మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్

ఇస్లామాబాద్,ఫిబ్రవరి27 : పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷-గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

## విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి
## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి27 : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# ప్రేమ పెళ్లిపై సోదరుడి కర్కశం

## యువకుడిపై స్నేహితులతో కలసి దాడి
## ప్రాణాపాయ స్థితో గాంధీలో చికిత్స

భువనగిరి,ఫిబ్రవరి27 : ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం జరిగింది. తన చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడిపై ఓ వ్యక్తి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో చోటుచేసుకుంది. ప్రస్తుతం బాధితుడు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ ప్రాంతానికి చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. బుధవారం యువతి మొబైల్ నుంచి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్‌కి ఆమె సోదరుడు మెసేజ్ చేశాడు. తనను తన ప్రియురాలే పిలిచిందని భావించిన అజయ్ రామలింగంపల్లికి వెళ్లాడు. ఆ గ్రామ శివార్లలోకి రాగానే యువతి సోదరుడు అజయ్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. యువతి సోదరుడు, అతని స్నేహితులు అజయ్ కళ్లలో కారం చల్లి... అనంతరం కత్తులతో దాడి చేశారు. అజయ్‌పై 14 సార్లు కత్తితో దాడికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అజయ్‌ని గాంధీకి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆస్పత్రిలో చేరిన బొత్స

## క్షేమంగానే ఉన్నానంటూ పోస్ట్

అమరావతి,ఫిబ్రవరి27 : వైకాపా నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున అక్కడి సిటీ న్యూరో సెంటర్‌లో చేర్పించారు. ప్రస్తుతం బొత్సకు చికిత్స కొనసాగుతోందని.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురైయారని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.

# దర్యాప్తు సంస్థల ముసుగులో రాజకీయ కుట్రలు

## లిక్కర్ కేసులో కోర్టు తీర్పే నిదర్శనం : దేశపతి

హైదరాబాద్,ఫిబ్రవరి27 : రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మద్యం కేసులో ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం రాజకీయంగా బద్నాం చేయడమే ధ్యేయంగా ఈ కేసులు బనాయించబడ్డాయని నిరూపితమయ్యిందని అన్నారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకులను ఇబ్బంది పెట్టాలని చూసిన శక్తులకు ఇది గొడ్డలిపెట్టని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎంతటి దుష్ప్రచారం చేసినా చివరికి సత్యమే జయించిందని,ఇది కేవలం వ్యక్తుల విజయం కాదు, భారత రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని పెంచే న్యాయ విజయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ నాయకత్వాన్ని అభాసుపాలు చేయాలని చూసిన కుతంత్రాలన్నీ నేటితో పటాపంచలయ్యాయని తెలిపారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

## పరిశీలనలో ఉందన్న ఎననికల సంఘం ఛైర్మన్

చెన్నై,ఫిబ్రవరి27 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ ప్రక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్ఠి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

## సంతాపం ప్రకటించిన మాజీ సిఎం జగన్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మృతిపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. గొప్ప అధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వివరించారు. ఆయన మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరనిలోటని తెలిపారు.

# సంపాదకీయం

## చీప్....లిక్కర్ పాలసీ కేసు!

లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజీవ్రాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజీవ్రాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది.ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు. ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

# అతి ప్రమాదకరమైన మలుపు



యూరోపియన్ దేశాలకు రష్యాపట్ల గలది బద్ధ శత్రుత్వం. ట్రంప్ కన్న ముందు అమెరికాదీ అదే విధానం. ఇపుడు ట్రంప్ తప్పుకున్నా యూరప్ ధోరణిలో మార్పులేదు. అందుకు ఒకే ఒక కారణం కనిపిస్తున్నది. యూరప్‌లో పైన పేర్కొన్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలకు తమ వలసవాద, సామ్రాజ్యవాద ధోరణులు ఇప్పటికీ మాసిపోలేదు. అందుకే, నాటో కూటమిని నానాటికీ రష్యా వైపు విస్తరించి, చుట్టుముట్టి, లొంగదీసుకుని, అక్కడి అపారమైన వనరులను కొల్లగొట్టే దీర్ఘకాలిక పథకంలో భాగంగా ఉక్రెయిన్‌ను ఒకపావువలే ఉపయోగించుకుంటున్నారు. ఈ శక్తులతో తన గత అనుభవాల దృష్టా తన ఆత్మరక్షణ కోసం రష్యా తన చర్యలు తాను తీసుకుంటున్నది. ఈ విషయం అర్థమైన ట్రంప్, నాటోలో ఉక్రెయిన్ సభ్యత్వ అంశంపైనే రష్యా ఈ యుద్ధం ఆరంభించినట్లు స్పష్టంగా పేర్కొన్నారు. మూడేళ్ల ఉక్రెయిన్ యుద్ధం నెమ్మనెమ్మదిగానైనా పరిష్కారం వైపు కదలుతున్నదనే అభిప్రాయం కలుగుతున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదకరమైన మలుపు తిరిగింది. అది కూడా అతి ప్రమాదరకంగా. ఉక్రెయిన్ రహస్య బలగాలు ఈ నెల ఒకటిన సాహసోపేతంగా, చాకచక్యంగా 41 రష్యన్ యుద్ధవిమానాలను, క్రిమియా వంతెనను పేల్చివేసిన తర్వాత, ఇక రష్యా ప్రతీకార దాడి ఎంత తీవ్రంగా ఉండగలదోనని ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి ఎదురు చూస్తున్నది. ఆ దాడి ఓర్నెనిక్ మధ్యంతర శ్రేణి క్షిపణి ప్రయోగాల నుంచి స్వల్పస్థాయి అణ్వస్త్రాల వరకు ఏదైనా కావచ్చునని ఊహాగానాలు సాగుతున్నాయి. రెండింటిలో ఏది జరిగినా అది ఉక్రెయిన్‌కు ఈ మూడేళ్లలో ఎప్పుడూ లేనంతటి విధ్వంసకరమవుతుంది. అదే సమయంలో ఆ తర్వాత నుంచి రెండు వైపులా దాడులు, ఎదురు దాడులతో యుద్ధం ఏ విధంగా పరిణమించేదీ ఎవరూ ఊహించలేరు. యుద్ధం మూడేళ్ల కాలంలో అనేక ఎగుడుదిగుడులను చూసింది. అందుకు పరిష్కారాన్ని అన్వేషించటం మాత్రం గత జనవరిలో డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అధ్యక్షుడైన తర్వాత మొదలైంది.

తన కన్న ముందటి అధ్యక్షుడు బైడెన్ ఉద్దేశపూర్వకంగానే యుద్ధం కొనసాగేట్లు చూసారు. యూరోపియన్ దేశాలతో కలిసి ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, నిధులు అందజేస్తూపోయారు. అయినప్పటికీ ఉక్రెయిన్ గెలవకపోవటమే గాక పెద్ద ఎత్తున నష్టాలు ఎదుర్కొంటూ భూభాగాలను 20 శాతం వరకు కోల్పోయినా, అధ్యక్షుడు జెలెనెస్కీని రష్యాతో తమ వైరంలో ఒక పావుగా ఉపయోగించుకుంటూ పోయారు తప్ప రాజీ పడనివ్వలేదు. ట్రంప్ కూడా మొదట ఉక్రెయిన్‌కు మద్దతు దారే అయినా, తర్వాత ఆలోచనలు మారాయి. యుద్ధాలు, ప్రాణనష్టాలు గాక రాజీలు జరగాలని, తాను గెలిచినట్లయితే ఆ దిశగా ప్రయత్నించగలనని ప్రచార సమయంలోనే పలుమార్లు ప్రకటించారు. గెలిచిన వెంటనే ఆ ప్రయత్నాలు ప్రారంభించారు కూడా. రాజీమార్గం ఏమిటన్న విషయమై తన సూచనలు తాను ఇదమిత్థంగా చేసారు. కాని, ట్రంప్ వైఖరిని ప్రచార కాలంలోనే వ్యతిరేకించిన జెలెనెస్కీ, యూరోపియన్ దేశాలు, రాజీ ప్రయత్నాలను భంగపరిచేందుకు మొదటినుంచి ఈరోజు వరకు తమ ప్రయత్నాలు తాము చేస్తూ వస్తున్నాయి. అంతేకాదు ట్రంప్‌ను ఏదో విధంగా బైడెన్ మార్గానికి మళ్లించి రష్యా పై యుద్ధంలో భాగస్వామిని చేయజూస్తున్నాయి. వీటన్నింటి మధ్య ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌లను తన పద్ధతిలో తాను ముఖాముఖిగా పరస్పర చర్చల కోసం ఒప్పించగలిగారు. ఆమేరకు రెండు దేశాల ప్రతినిధులు టర్కీ నగరం ఇస్తాంబుల్‌లో మే 16 న సమావేశమై, కొందరు యుద్ధ ఖైదీల మార్పిడి కోసం అంగీకరించటం మినహా మరేమీ చేయలేకపోయారు. తర్వాత ఈ నెల 2 న మరోమారు అక్కడే చర్చించి మరి కొందరు ఖైదీల విషయమై అంగీకారానికి వచ్చారు. రెండు చర్చల మధ్య మరొక పురోగతి కనిపించింది. అది, సమస్య పరిష్కారానికి ఎవరి షరతులు ఏమిటో లిఖిత పూర్వక పత్రాలను 'మెమోరాండాల' పేరిట అందజేసుకోవటం. ఆ విధంగా రెండడుగులు ముందుకు పడిన మీదట మునుముందు చర్చలలో ఏ రాజీలు కుదిరి సమస్య ఒక కొలిక్కి వచ్చేదో తెలియదు. కాని, సరిగా ఆ రెండవ విడత చర్చలకు ముందు రోజున ఉక్రెయిన్ రహస్య బలగాలు రష్యన్ వైమానిక స్థావరాలపై భీకరమైన దాడులు జరిపాయి. నిజానికి ఆ దాడుల దరిమిలా రష్యన్లు వెంటనే ఇస్తాంబుల్ చర్చలను బహిష్కరించి ఉండవలసింది. సర్వసాధారణంగా జరిగేది అదే. కాని వారు ఆశ్చర్యకరంగా చర్చలకు వెళ్లారు. అటువంటి నిర్ణయానికి కారణాలను చెప్పలేము గాని, తమ పక్షాన మాత్రం యథావిధిగా ఖైదీల మార్పిడి ఒప్పందం చేసుకుని, తమ షరతుల మెమోరాండాన్ని ఎదుటి పక్షానికి అందజేసి, వారి పత్రాన్ని తీసుకుని వచ్చి వేసారు. కేవలం ఊహాగానం చేయాలంటే ఇందులో మూడు కనిపిస్తున్నాయి.

## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

### నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి27 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## అహోబిలంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

### మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి

నంద్యాల,ఫిబ్రవరి27 : ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ ఆహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహిని అలంకృతుడైన స్వామి పల్లకిలో కొలువుదీరి ఆలయ తిరు వీధుల్లో ఊరేగుతూ అహోబిలం మఠానికి చేరుకున్నారు. పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ తొలి పూజ చేశారు. అనంతరం చత్రవట నరసింహస్వామి ఆలయానికి చేరుకోగా అర్చకులు వేదమంత్రాలతో పూజ చేశారు. భక్తుల కోరిక మేరకు ఇళ్ల చెంతకు స్వామి చేరుకోగా ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

## సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పపట్టిన కోర్టు

### ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 : ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.


## అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త

### సిఎం సహాయనిధి నుంచి చెక్కును అందించిన ఎమ్మెల్యే

నెల్లూరు,ఫిబ్రవరి27 : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త గౌర్రెపాటి శ్రీనివాసులు రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సాయం మంజూరైంది. శుక్రవారం ఆ చెక్కును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షుడు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ గంగవరం తెదేపా కార్యకర్త గౌర్రపాటి శ్రీనివాసులు రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తెలియజేయగానే.. ఆమె నేరుగా ఆయన ఇంటికి వచ్చి పరామర్శించారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సహాయం మంజూరయ్యేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తల సంక్షేమానికి తెదేపా చేస్తున్న కృషిని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట గంగవరం తెదేపా అధ్యక్షులు తలారి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## పవిత్ర రోజాలో ఆరోగ్య రహస్యం

గుంటూరు : రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష ప్రత్యేకతే వేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపావాస దీక్ష చేయడం ఆరోగ్య రక్షణ రహస్యం దాగివుంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రకారం ఉపవాస దీక్షలు పాటించడం ఆరోగ్యానికి మంచిదేనని గ్రంథాలు తెలుపుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టడడంవల్ల ఎంతో పుణ్యం, మంచి ఆరోగ్యంగా ఉంటామని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొంటున్నాయి. సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారం తీసుకోవడం ద్వారా జీర్ణకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని ప్రకృతి వైద్యులు స్పష్టం చేస్తున్నారు.రోజావల్ల జీర్ణకోశ వ్యాధులు దూరం సహర్, ఇఫ్తార్ వేళలో ఆహారాన్ని తీసుకోవడంలో ఎన్నో శాస్త్రీయ కారణాలు కనిపిస్తున్నాయి. రుషులు, సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారాన్ని తీసుకునేవారని, ఉద యం, సాయంత్రం వేళల్లో ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఎన్నో లాభాలున్నాయి. తీసుకున్న ఆహారం సంపూర్ణంగా జీర్ణమవుతుందని, జీర్ణశక్తి పెరుగుతుందని, దీంతో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజా సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు తీసుకుంటారని వీటిలో ఫోరిక్ యాసిడ్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎనిమియాను దూరం చేస్తాయి. సంవత్సరంలోని 12 నెలల్లో పవిత్రమైన రంజాన్ మాసానికి విశేష ప్రాముఖ్యత ఉంది. సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకోవడంలోనే ఆరోగ్యం దాగి వుందని ఇస్లాం బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త కూడా ప్రాతఃకాలానికి ముందే ఆహారాన్ని స్వీకరించేవారని ఆయన అనుచరులు ఎన్నో హదీసులలో వివరించారు. ఉపవాస వ్రతం రోజా ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబంది. వేయి మాసాలకన్నా అత్యంత విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్ మానవాళి మార్గదర్శనం కోసం దైవం పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే అవతరించింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న రంజాన్ మాసం రోజాలు ఉండేవారికి అంత పుణ్యం ఉంటుందని ఇస్లామిక్ గ్రంథాలు తెలుపుతున్నాయి. రోజా వల్ల మానవులను మంచివారుగా సౌశీల్యవంతులుగా, దైవభీతి గలవారుగా తీర్చిదిద్ద డం, దీనివల్ల భక్తిని పెంచే అవకాశం ఉంది.



ఆధ్యాత్మికం



## ఉద్యమిని విజయవంతం చేయండి

### రాష్ట్ర ఇరిగేషన్ ఛైర్మన్ లీలాకృష్ణ

**వికోట, ఫిబ్రవరి 27**

జనసేన పార్టీ వి కోట ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం(ఉద్యమి)లో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాల ఉద్యమి సమన్వయకర్త రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ రేగుళ్ల లీలాకృష్ణ పాల్గొన్నారు. వారిని జనసేన శ్రేణులు సాదరంగా స్వాగతించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, గ్రామ స్థాయి వరకు ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు ప్రతి జనసైనికుడిని నాయకత్వ దిశగా తీసుకెళ్లడంపై చర్చించారు.అదేవిధంగా నాయకులు మరియు కార్యకర్తలు సభ్యత్వ లక్ష్యాలను సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఏ వీ బాబు, సీనియర్ నాయకులు రెడ్డి భాస్కర్ (పొట్టు భాస్కర్),స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ గజేంద్ర ,సీనియర్ నాయకులు శబరీష్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ గౌడ్, కార్యదర్శులు ఉదయ్ కిరణ్, మోహన్ కుమార్, నాయకులు మహేంద్ర, భాస్కర్, కుప్పస్వామి,గణేష్, జనసైనికులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్(మెన్)టోర్నమెంట్‌కి యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థి ఎంపిక



**మైలవరం, ఫిబ్రవరి 27**

స్థానిక లకి రెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కొరిని సందీప్, సి.ఎస్.ఈ విద్యార్థి, వచ్చేనెల 2 వ తేదీ నుండి - 6 వ తేదీ వరకు భారతిదాసన్ యూనివర్సిటీ లో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ (మెన్) టోర్నమెంట్ లో పాల్గొనటానికి జె.యన్.టి.యునివర్సిటీ ,కాకినాడ తరపున ఎంపిక ఐనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు తెలియచేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని ,ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాదిపతి డా.రాజ్ కుమార్ ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా ముగిసిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్ వెబ్ డిజైనింగ్




**మైలవరం, ఫిబ్రవరి 27**

స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నాడు ఎక్సెల్లర్ సంస్థ వారి సౌజన్యంతో పీఎం ఉషా పథకం కింద వెబ్ డెసినింగ్ అంశం పై 5 రోజుల సర్టిఫికెట్ కోర్స్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానీకి ప్రిన్సిపల్ డా. ఇళ్ల రవి ముఖ్య అతిథిగా హాజరు అయ్యి నేటి డిజిటల్ యుగంలో వెబ్ డిజైనింగ్ అనేది కేవలం ఒక నైపుణ్యం మాత్రమే కాదు, అది ఒక శక్తి వంత మైనది, మీరు నేర్చుకున , హెచ్టిఎంఎల్ సీ ఎస్ ఎస్ , వంటి అంశాలు మిమ్మల్ని టెక్నాలజీ రంగంలో ముందు ఉంచుతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పురంశెట్టి. రంగారావు వెబ్ డిజైనింగ్ అంటే వెబ్సైట్ తయారు చేయడం మాత్రమే కాదు అది ఒక కళా అని కొనియాడారు. కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ . వెంకటాద్రి మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణ కేవలం పునాది మాత్రమే. సాంకేతికత నిరంతరం మారుతూ ఉంటుంది. మీరు ఏప్పుడు కొత్త విషయాలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు . ఈ క్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

**విజయవాడ స్పోర్ట్స్, ఫిబ్రవరి 27**



విజయవాడ వేదికగా స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు మార్చి 1 తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు రాష్ట్రస్థాయి మెన్ అండ్ ఉమెన్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు ది విజయవాడ చదరంగం సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎండి అక్బర్ పాషా, మందుల రాజీవ్ తెలిపారు. ఈ పోటీలకు 26 జిల్లాల నుంచి సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొంటారని ఈ పోటీలు పురుషులు మహిళలకు వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు మొదటి ఐదు స్థానాలలో నిలిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా చిన్నారులను ఉత్తేజ పరిచి వారిలో చదరంగం పైన మక్కువ పెరగడానికి ఖ-07,09,11,13 ఏజ్ గ్రూపులలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు అందరికీ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు 92 46 77 66 55 ఫోన్ నెంబర్ పై సంప్రదించాలని కోరారు.

### ఫీజులు వసూలు చేసి

# అడ్మిషన్ నమోదు చేయని నర్సింగ్ కాలేజీ

- యూనివర్శిటీ సీట్లకంటే ఎక్కువగా అనధికారిక భర్తీ ఆరోపణలు
- ఏడాది అకడమిక్ జీవితం ప్రమాదంలో పడిన విద్యార్థి






నర్సింగ్ చదివి జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలనుకున్న ఓ విద్యార్థి కేసీరెడ్డి నర్సింగ్ కాలేజీ చర్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఫీజులు పూర్తిగా వసూలు చేసుకున్నప్పటికీ విద్యార్థి వివరాలను యూనివర్శిటీకి అప్‌లోడ్ చేయకపోవడంతో అసలు విషయం బయటపడింది. విజయవాడకు చెందిన షేక్ కాజా రియాజ్ 2025లో డాక్టర్ ఎన్టీయర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహించిన ఏపీఈఏపీ సెట్ పరీక్షల్లో ర్యాంకు సాధించారు. ఆ ర్యాంకు ఆధారంగా కన్వీనర్ కోటాలో ప్రకాశం జిల్లా మార్గాపురం మండలం దరిమగుడు గ్రామంలోని ధార్వి కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లో ఫ్రీ సీటు లభించింది. అయితే ఆ సీటులో చేరకుండా మేనేజ్‌మెంట్ కోటాలో గుంటూరు జనగంట్లపాలెంలోని బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహిస్తున్న కేసీ రెడ్డి నర్సింగ్ కాలేజీలో 2025 డిసెంబర్‌లో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చేరారు. అడ్మిషన్ సందర్భంగా 15.12.2025న ట్యూషన్ ఫీజుగా రూ.15,000, 22వ తేదీన రూ.10,000తో పాటు మరో రూ.10,000, 27.12.2025న రూ.5,500 మరియు రూ.7,800 చెల్లించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మార్గాపురం కాలేజీలో చేరనందున ఆ అడ్మిషన్‌ను రద్దు చేయాలని సంబంధిత కాలేజీ యూనివర్శిటీకి లేఖ కూడా ఇచ్చింది.

ఇక ప్రస్తుతం చదువుతున్న కేసీ రెడ్డి నర్సింగ్ కాలేజీకి యూనివర్శిటీ కేటాయించిన మేనేజ్‌మెంట్ కోటా సీట్లకంటే ఎక్కువ సీట్లు అనధికారికంగా భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన అడ్మిషన్‌ను యూనివర్శిటీలో నమోదు చేయాలని విద్యార్థి పలుమార్లు కళాశాల యాజమాన్యాన్ని కోరినా, "యూనివర్శిటీ ప్రక్రియలో ఉంది" అంటూ డిసెంబర్ నుంచి ఆలస్యం చేస్తూ వచ్చారని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థి స్వయంగా యూనివర్శిటీని సంప్రదించగా, అడ్మిషన్ల విభాగం పరిశీలనలో కేసీ రెడ్డి నర్సింగ్ కాలేజీ సమర్పించిన విద్యార్థుల జాబితాలో కాజా రియాజ్ పేరు లేదని వెల్లడించింది. దీంతో కాలేజీ యూనివర్శిటీ కేటాయించిన సీట్లకు మించి అనధికారికంగా అడ్మిషన్లు ఇచ్చి ఫీజులు వసూలు చేసినట్లు స్పష్టమైంది. కేసీరెడ్డి నర్సింగ్ కాలేజీ ఉద్దేశపూర్వకంగా మోసం చేసి తన ఏడాది అకడమిక్ జీవితాన్ని నాశనం చేసిందని బాధిత విద్యార్థి వాపోయారు. తనకు న్యాయం చేయాలని, అక్రమ అడ్మిషన్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# దివ్యాంగుల పింఛన్లపై మళ్లీ కత్తి

- తొలగింపులకు కలెక్టర్లకే పూర్తి అధికారం
- ఒక వైపు తొలగింపులు... మరో వైపు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటన
- మూడు చక్రాల మోటార్ వాహనాలు ప్రకటనకే పరిమితం
- సదరం స్లాట్లలో గందరగోళం...దివ్యాంగుల ఆవేదన

**అమరావతి, ఫిబ్రవరి 27**

రాష్ట్రంలో దివ్యాంగుల పింఛన్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు పొందుతున్న వారిలో అనర్హులు ఉంటే వారినితొలగించే పూర్తి అధికారాలను జిల్లా కలెక్టర్లకుప్రభుత్వం అప్పగించింది. అసెంబ్లీలో మంత్రి శ్రీనివాస్‌ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రజలెవరైనా అనర్హులపైఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు నిజమని తేలితే వెంటనే పింఛన్‌ను రద్దు చేస్తామని తెలిపారు. అర్హులకే పింఛన్ కొనసాగుతుందని, ఈ నిర్ణయంతో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఈ నిర్ణయంపై దివ్యాంగుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కూడా అనర్హుల పేరుతో వేల సంఖ్యలో పింఛన్లు తొలగించారని, సదరం పునర్వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా సాగలేదని ఆరోపిస్తున్నారు. కొత్త దివ్యాంగ పింఛన్ల మంజూరులో ఆలస్యం కొనసాగుతోందని విమర్శించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 21 రకాల వైకల్యాలకు ధ్రువీకరణ సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం పరిమిత స్లాట్లే అందుబాటులో ఉన్నాయని దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ రాజ్ తెలిపారు. ఒక జిల్లాకు చెందిన వారికి దూర ప్రాంతాల్లో స్లాట్లు కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు కొంతమంది పింఛన్లు నేరుగా మంజూరు చేసే అధికారం ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు తొలగింపుల అధికారం కూడా కలెక్టర్లకే ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మరోవైపు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించినప్పటికీ, వారికి సహకరించే ఎస్కార్ట్‌కు ఉచిత ప్రయాణంపై స్పష్టత లేదని సంఘాలు పేర్కొన్నాయి. గతంలో 50 శాతం రాయితీ పాస్‌లతో దివ్యాంగునికి, సహాయకుడికి సౌకర్యం ఉండేదని గుర్తుచేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉండటంతో దివ్యాంగులు పోటీ పడలేని పరిస్థితి నెలకొంటోందని తెలిపారు. దివ్యాంగులకు ఉచిత మూడు చక్రాల మోటార్ వాహనాలు అందిస్తామని దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు పంపిణీ జరగలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బడ్జెట్ కేటాయింపులు కూడా చాలీచాలని ఉన్నాయని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొత్త పింఛన్ల మంజూరు, సదరం ధ్రువీకరణ సౌకర్యాల విస్తరణ కోసం దివ్యాంగులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారని కిరణ్ రాజ్ హెచ్చరించారు.



# సరికొత్త ప్యాకేజింగ్‌తో హిమాలయా బేబీ కేర్

- రాబోయే ఐదేళ్లలో 500 టన్నుల ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని లక్ష్యం




**హైదరాబాద్, ఫిబ్రవరి 27** హిమాలయా బేబీ కేర్ త మ 'జెంటిల్ బేబీ కేర్' ఉత్పత్తులలో సరికొత్త ప్యాకేజింగ్ డిజైన్ పరిచయం చేసింది. మెరుగైన వినియోగం, ఆలోచనాత్మక డిజైన్, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గించడం, పర్యావణంపై సానుకూల ప్రభావం చూపడంలో భాగంగా హిమాలయా బేబీ కేర్ నిరంతర ప్రయత్నాలకు ఇది ప్రతిబింబంగా నిలుస్తోంది. ఈ కొత్త ప్యాకేజింగ్ ద్వారా రాబోయే ఐదేళ్లలో 500 టన్నుల ప్లాస్టిక్‌ను తగ్గించాలని బ్రాండ్ లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ఏడాదికి సుమారు 100 టన్నుల ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుంది. నేటి కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పర్యావరణహితమైన ఉత్పత్తులనే ఎంచుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. ఆ ఆలోచనలకు అనుగుణంగా హిమాలయా ఈ బాధ్యతాయుతమైన అడుగు వేసింది. ఈ కొత్త ప్యాకేజింగ్ ఆవిష్కరణకు మద్దతుగా ఒక డిజిటల్ ఫిల్మ్‌ను (వీడియో) విడుదల చేశారు. ఇది నేటి తల్లిదండ్రులందరిలో ఉండే ఒక ముఖ్యమైన ఆందోళనను అంటే మన పిల్లలకు మనం అందించబోయే భవిష్యత్తు గురించి చర్చిస్తుంది. ఒక పేరెంట్స్ మీట్ (తల్లిదండ్రుల సమావేశం) నేపథ్యంలో సాగే ఈ ఫిల్మ్, పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల భారం, దాని దీర్ఘకాలిక ప్రభావంపై ఆలోచింపజేసే సంభాషణతో ప్రారంభమవుతుంది. పిల్లలను రక్షించడం అంటే కేవలం వారి రోజు వారీ అవసరాలను చూసుకోవడం మాత్రమే కాదు, వారి చుట్టూ ఉన్న ప్రపంచం కోసం మనం చేసే ఎంపికలు కూడా కీలకమేనన్న నేటి తల్లిదండ్రుల నమ్మకాన్ని ఈ వీడియో ప్రతిబింబిస్తుంది. ఈ కథనం ద్వారా ప్యాకేజింగ్‌లో ప్లాస్టిక్‌ను తగ్గించడం వంటి బాధ్యతాయుతమైన చర్యలు, రాబోయే తరానికి స్వచ్ఛమైన, సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో ఎలా సహాయపడతాయో హిమాలయా బేబీ కేర్ చెప్పిం ది. ఈ సందర్భంగా హిమాలయా వెల్నెస్ కంపెనీ బేబీ కేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి మాట్లాడుతూ హిమాలయా బేబీ కేర్‌లో మా బాధ్యత కేవలం సురక్షితమైన ఉత్పత్తులను అందించడమే కాదని, పిల్లలకు ప్రకృతి ప్రసాదించిన ఉత్తమమైన పోషణ అందాలని నమ్ముతామన్నారు. అదే సమయంలో వారు పెరిగే ప్రకృతిని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలనే మా నిర్ణయం పిల్లల భవిష్యత్తు పట్ల మాకున్న నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. మా ఉత్పత్తులు శిశువులకు, మన భూమికి మేలు చేయాలన్నదే మా లక్ష్యమ న్నారు. కొత్త ప్యాకేజింగ్ ప్యాక్‌లు ఆధునిక రూపాన్ని కలిగి ఉండటమే కాకుండా, వినియోగదారులు సులభంగా చదువుకునేలా స్పష్టమైన లేబులింగ్‌తో రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. ఈ డిజిటల్ ఫిల్మ్‌ను హిందీతో పాటు తెలుగు, పంజాబీ, తమిళం, కన్నడ, బెంగాలీ, ఒడియా, అస్సామీ, గుజ రాతీ, మరాఠీ వంటి 10 ప్రాంతీయ భాషల్లో రూపొందించామన్నారు. దీనివల్ల వివిధ వర్గాల తల్లిదండ్రులకు ఈ సందేశం మరింత చేరువ అవుతుందన్నారు.

# ఘనంగా యూరో కిడ్స్ వార్షికోత్సవం







**విజయవాడ , ఫిబ్రవరి 27** యూరో కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఇలాంటి వార్షికోత్సవాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, కళలను ప్రోత్సహించడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. పాటలు, నృత్యాలు, అభినయాలతో వేదికపై సందడి చేసిన చిన్నారులు అందరి ప్రశంసలు అందుకున్నారు. "పిల్లలు కలిసి పాడుతూ, ఆడుతూ, డ్యాన్స్ చేయడం చూడటం ముచ్చటగా ఉంది" అని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న రెడ్డి చిన్నారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

# రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నను
# అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు

- పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఆగిరిపల్లి మండలంలో కొత్త ఈదరలో శుక్రవారం రూ 9.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేశారు. ఇందులో భాగంగా ఆగిరిపల్లి మండలం మల్లిబోయినపల్లి -- కొత్త ఈదర వరకు రూ 3.70 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన బీటి రోడ్ ను, అదేవిధంగా రూ1.25 కోట్లు వ్యయంతో కొత్త ఈదర గ్రామంలో నిర్మించనున్న సీసీ మరియు బిటి రహదారి పనులకు రూ 4.00 కోట్లు, రావిచెర్ల -- కొత్త ఈదర ఆర్ అండ్ బి రహదారి పనులకు, కొత్త ఈదరలో రూ 36 లక్షలు వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ హెల్త్ వెల్‌నెస్ సెంటరు పలు అభివృద్ధి పనులకు మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలకు లోను కాకుండా, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా రహదారులు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో పండించిన పంటలకు రైతులు తమకు నచ్చిన రైసు మిల్లుకు తోలుకునే స్వేచ్ఛను ఇచ్చి గిట్టుబాటు ధరను కల్పించి 48 గంటల్లో సొమ్ములను రైతులు ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన రూ 1650 కోట్ల రూపాయలను, ప్రజా ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేక పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన.. దేశ ప్రగతికి సరికొత్త మైలురాయి

- నిబద్ధతతో డేటా సేకరణ విధులు నిర్వర్తించాలి
- ప్రతి విషయంపైనా స్పష్టత అవసరం
- ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్

ఎస్.ఇలక్కియ **విజయవాడ, ఫిబ్రవరి 27**



జన గణన అనేది దేశ ప్రగతికి సరికొత్త మైలురాయి అని.. నిబద్ధత, పారదర్శకత, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తూ డేటా సేకరణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో సెన్సస్-2027కు సంబంధించి తొలిదశ (హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్)పై జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. మార్చి 1 వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెన్సస్ ప్రాధాన్యత, సమాచార సేకరణ విధివిధానాలు, మొబైల్ యాప్స్‌తో పాటు వివిధ డిజిటల్ వేదికలు, ప్రత్యేకంగా కేటాయించిన విధులపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా స్వచ్ఛమైన డేటా సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్‌వో), రెండో దశ పాపులేషన్ ఎన్యూమరేషన్ (పీఈ) అని వివరించారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. విధాన అభివృద్ధి, సామాజిక అవసరాలను సరైన విధంగా అర్థం చేసుకునేందుకు జన గణన ముఖ్యమని.. కచ్చితమైన ప్రణాళిక, వనరుల కేటాయింపునకు కీలకమన్నారు. అందువల్ల ఈ బహత్తర కార్యక్రమంలో పాల్గొనే ప్రతిఒక్కరూ అంకితభావంతో సేవలందించాలని జేసీ ఇలక్కియ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ జి.ప్రసన్నకుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏఎస్‌వోలు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేష్ కుటుంబాన్ని
# పరామర్శించిన నందమూరి లక్ష్మీపార్వతి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27** మాజీ మంత్రి జోగి రమేష్ నివాసాన్ని సందర్శించినఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ మాజీ చైర్మన్‌నందమూరి లక్ష్మీపార్వతి, ఆయన కుటుంబ సభ్యులనుపరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనలవివరాలను జోగి రమేష్ ఆమెకు వివరించారు.అనంతరం మీడియాతో మాటాడిన నందమూరిలక్ష్మీపార్వతి, జోగి రమేష్ ఇంటి పరిస్థితి చూస్తుంటేతీవ్రంగా బాధ కలుగుతోందన్నారు. రాష్ట్రంలో నిరంకుశపాలన సాగుతోందని, ఇది ప్రజాస్వామ్యమా లేక రాక్షసరాజ్యమా అనే సందేహం కలుగుతోందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. మాస్ లీడర్లుగా పేరొందినజోగి రమేష్, అంబటి రాంబాబు ఇళపై దాడులుజరగడం వెనుక రాజకీయ కక్ష ఉందన్నారు.నాయకులను భయపెట్టి ప్రజల మధ్యకు రానీయకుండాచేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. 'రెడ్ బుక్ రాజ్యాంగం' పేరిట ప్రత్యేక విధానంతో పాలన సాగుతోందని విమర్శించారు. లోకేష్ విద్య, పరిపాలనా సామర్థ్యాలపై కూడా ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో రౌడీయిజం, గృహ దహనాలు వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా ఉన్నాయని ఆరోపించారు. కుల, మత భేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.జోగి రమేష్‌పై నమోదైన కేసులు అక్రమమని, చంద్రబాబు నాయుడు పాలనలో అక్రమాలకు కొదవలేదని విమర్శించారు. నాయకుల ఇళ్లపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ దాడులు జరగడం గతంలో చూడలేదని, ఇవన్నీ ప్రస్తుత పాలనలోనే జరుగుతున్నాయని అన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 2029 ఎన్నికల తర్వాత పరిస్థితులు మారతాయని, అప్పటివరకు ప్రజలు సహనంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ధర్మానికి మూలం గోవు

గో సంపదను కోపాడుకోవాలి

డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

...ంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కర్నూలు, ఫిబ్రవరి 27 (గ)** ధర్మానికి మూలమైన గోవును, గోసంపదను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఇది వ్యక్తిబాధ్యత కాదు, సమిష్టి బాధ్యత అని తిరుమల తిరుపతిదేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడికర్నూలు జిలా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లువేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలోఅవుకు మండలం, కొండమనాయుని పల్లె గ్రామంలోవెలసిన శ్రీ రామాలయం నందు గత నాలుగురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్ర మాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకు మార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులందరికీ గ్రామ భక్తసమాజం మహాప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వై.వి. శివారెడ్డి, ఆకుల విశ్వనాధరెడ్డి, ఆకుల నాగిరెడ్డి, బోర్వెల్ శివారెడ్డి, నలుబోలు మల్లారెడ్డి, బోయ జయమ్మ, మోహనరెడ్డి, ఎద్దుల సుబ్బరాయుడు, గొల్ల వెంకటప్ప, చాకలి కొత్తన్న, గొల్ల శివరాం, పూజారి గురువయ్య, యల్లాల నాగలక్ష్మి, కోనేటి సుబ్బమ్మ, బో య శేషమ్మ, మంగలి వెంకటప్ప, యర్రగొల్ల రాజశేఖర్, బోయ దస్తగిరి, ఆకుల లక్ష్మిదేవమ్మ, ఆదిలక్ష్మి, మారేమడుగుల లక్ష్మిదేవి, యర్రగొల్ల లక్ష్మిదేవి, ఆకుల పుల్లారెడ్డి, రామాపురం శివారెడ్డి, ఎన్. నారాయణ రెడ్డి, జూనూతల నాగేంద్రుడు, సిద్దయ్య, రామసుబ్బన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాదులందరికి హైదరాబాదులో ఉంటున్న బోయ షేక్షావలి అన్నప్రసాదానికి సహకరించారు.

# సంపాదకీయం



## శనగ రైతుల సంక్షోభం

**తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలలో శనగ ఒక వాణిజ్య పంటగా మారింది. నల్ల బర్లీ పొగాకు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు శనగ వైపు మొగ్గు చూపారు. సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం వలన పీకల లోతు కష్టాల్లో మునిగిపోయారు. ఏ పంట వేయాలో తెలియక, ప్రత్యామ్నాయ పంటలు లేక రైతులు అయోమయంలో వున్నారు. నల్ల బర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ పంటను సాగు చేశారు.క్వింటాలు శనగలకు 5,875 రూపాయల కనీస మద్దతు ధరకు మార్క్ ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. శనగలను కొంటామన్న నిర్ణయం సంతోషాన్ని కలిగించింది. కానీ ఎన్ని శనగలు కొంటారు? కోల్డ్ స్టోరేజ్‌లో వున్న శనగల మాటేమిటి? మొత్తంగా కొంటారా? లేక దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తారా? విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తున్న రైతులకు నగదు ప్రోత్సాహకాల సంగతేమిటి? విదేశీ శనగల దిగుమతులను ఆపేసి వ్యవసాయాన్ని, రైతు రక్షణకు తీసుకునే చర్యలు చాలా అవసరం. వ్యవసాయ రక్షణకు తీసుకునే చర్యలపై దీర్ఘకాలిక ప్రణాళిక కావాలి.**

పప్పుధాన్యాలలో శనగ అతి ముఖ్యమైన పంట. ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగలు ఇప్పుడు ధర లేక రైతులను దివాళా తీయిస్తున్నాయి. రైతులను కష్టాలపాలు చేస్తున్నాయి. ఆహారంలో పప్పుధాన్యాల అవసరం ఎక్కువగానే ఉన్నది. శరీర నిర్మాణంలో ప్రొటీన్ అవసరం గురించి డాక్టర్లు నొక్కి చెప్తున్నారు. రైతులు కష్టపడి కావాల్సినంత పండిస్తున్నారు. పప్పుధాన్యాల పంపిణీ సరిగ్గా లేక అందరికి అందనందున "ప్రొటీన్ క్యాలరీ మాల్‌న్యూట్రిషన్" దాపురిస్తున్నది. ఒకపక్క గోడౌన్లలో శనగలు పుచ్చిపోతుంటే మరోపక్క పేద వారికి పప్పుధాన్యాలు అందటంలేదు. రేషన్ షాపుల ద్వారా శనగలను పంపిణీ చేస్తే ఇటు రైతులకు అటు పేద ప్రజలకు మేలు జరుగుతుంది. దేశీయ ఉత్పత్తి సరిపోయినంత ఉంది. కానీ విదేశీ ప్రభుత్వాలను తృప్తిపరచటానికి విదేశీ శనగలను దిగుమతి చేస్తున్నారు. ఇక్కడ పండే పంటలు అమ్ముడు పోవటంలేదు. రేటు రావటం లేదు. రైతులు అప్పులపాలవుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో విస్తారంగా శనగ పంటను సాగు చేస్తున్నారు. మిగతా పంటలతో పోలిస్తే శనగ సాగు కాస్త సులభంగానే జరుగుతుంది. శనగలకు ఉత్తరాదిన డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. మన రాష్ట్రంలో 2.8 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగవుతున్నది. దాదాపు 4 లక్షల టన్నుల శనగల ఉత్పత్తి జరుగుతుంది.దేశం మొత్తం మీద 115 నుండి 120 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి అవుతున్నదని అంచనా. మన దేశ ప్రజల అవసరాలకు 120 లక్షల టన్నుల శనగలు సరిపోతాయంటున్నారు. అయితే అవసరానికి మించి నిల్వలు ఉన్నాయి. అమ్ముడుపోక కోల్డ్ స్టోరేజీలలో శనగలు ఎన్ని ఉన్నాయో లెక్కే లేదు. కోల్డ్ స్టోరేజీలలో వున్న శనగల లెక్క ప్రభుత్వం బయటకు తీయాలి. వాటిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.భూసారం క్షీణించడం వలన, వాతావరణంలో మార్పుల వలన, దిగుబడులు తగ్గిపోతున్నాయి. విత్తనాలు, ఎరువులతో సహా వ్యవసాయ ఖర్చులన్నీ పెరిగిపోతున్నాయి. రైతులు దివాళా తీస్తున్నారు. ప్రభుత్వాలు మరోపక్క దిగుమతి సుంకాన్ని తగ్గించి, విదేశీ దిగుమతులను పోత్సహిస్తున్నాయి. విదేశాల నుండి అధికంగా దిగుమతులు చేయటంతో ఇక్కడి శనగ రైతుల కష్టాలు పెరుగుతున్నాయి.ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ళ నుండి ఆరేడు క్వింటాళ్ళకు పడిపోయింది. గత సంవత్సరం ఎర్ర శనగలు క్వింటాలు రేటు రూ.7,200 ఉంటే ఇప్పుడు దళారులు రూ.5000 కన్నా తక్కువకు అడుగుతున్నారు. తెల్ల శనగలు పోయిన సంవత్సరం రూ.10,200 వుంటే ఇప్పుడు రూ.5,600కు అడుగుతున్నారు. బోల్టు శనగలు గత ఏడాది రూ.15,000 ఉంటే ఇప్పుడు అడిగేవారే లేరు.2017-18 సంవత్సరాలలో శనగ దిగుమతులపై 40 శాతం ఉన్న దిగుమతి సుంకం 10 శాతానికి తగ్గిస్తూ వచ్చారు. దేశీయ శనగల ఉత్పత్తి తగ్గిపోవడం వలన, 2024 మే నుంచి 2025 మార్చి వరకు పూర్తిగా దిగుమతి సుంకాలను రద్దు చేశారు. ఉత్పత్తి పుంజుకున్న తర్వాత 2025 ఏప్రిల్ నుండి 10 శాతం సుంకాలను మరల అమలులోకి తెచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, రికార్డు స్థాయిలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. విదేశాలలో రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు కూడా ఎక్కువగా వుండటం వలన ఉత్పత్తి ధర తక్కువగా ఉంటుంది. మన రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేవు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అప్పులు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం వల్ల మన రైతులకు అప్పులు, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వలు వుంచటం వలన క్వింటాలుకు రూ.150 కడుతూ ఉండాలి. బయట గోడౌన్లలో పెడదామంటే శనగలు పుచ్చిపోతున్నాయి. శీతల గిడ్డంగులలో ఖాళీ లేదు. ఒకపక్క పేరుకుపోతున్న శనగలు. మరో పక్క అప్పులు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు దివాలా తీస్తున్న తరుణంలో ఏ పంట వేయాలో తెలియని పరిస్థితులలో, కొద్దిగా డబ్బులు వస్తాయనే ఆశతో నల్ల బర్లీ పొగాకును సాగు చేశారు. నల్ల బర్లీ పొగాకు 15-18 వేల రూపాయల వరకు ధర వచ్చింది. పొగాకు కంపెనీలు, ప్రభుత్వం కలిసి క్వింటాల్ నల్ల బర్లీ పొగాకు రేట్లను రూ.12000-9000-6000గా తగ్గించి నిర్ణయించి రైతులకు అన్యాయం చేశాయి. ఈ సంవత్సరం అసలు నల్ల బర్లీ పొగాకు సాగు చేయడాన్ని నిషేధించారు.పత్తికి ధర లేదు. విదేశాల నుండి ఎటువంటి అడ్డంకులు లేకుండా పత్తిని దిగుమతి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంట ఏమిటో ప్రభుత్వం చెప్పదు. ధైర్యం చేసి పంట పండించే సమయానికి అమెరికా నుంచి దిగుమతులు వెల్లువలా వచ్చి పడతాయి. రెండు సంవత్సరాల నుండి ఏ పంటకూ సరైన ధర లేదు. కోల్డ్ స్టోరేజ్‌లో దాచిపెట్టటానికి ఖాళీలు లేవు. దిగుబడి కూడా తగ్గిపోయింది. 2024-25 సంవత్సరంలో 15 లక్షల టన్నుల శనగలను దిగుమతి చేసుకున్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 15 లక్షల క్వింటాళ్ల శనగలు కోల్డ్ స్టోరేజ్‌లో స్టాక్ నిండుగా ఉన్నా విదేశీ శనగలను దిగుమతి చేశారు.ఒకప్పుడు లాభాలను కురిపించిన శనగ సాగు ఇప్పుడు కళ్ళ నీళ్లు తెప్పిస్తున్నది. బయట తెచ్చిన అప్పుల వడ్డీ పెరిగిపోతున్నది. వ్యవసాయ ఖర్చులకి, ఇంటి ఖర్చులకి చేతిలో డబ్బులు లేవు. బ్యాంకర్లు, అప్పులవాళ్ళు అప్పులు ఇవ్వడం మానేశారు. ప్రభుత్వం సహాయం చేస్తే బయటపడవచ్చు.




## జాతీయ వేదికపై
## మెరిసిన మణిపాల్ ఆసుపత్రులు
### విజయవాడకు వరుస గౌరవాలు

**విజయవాడ, ఫిబ్రవరి 27**

వివిధ వైద్య విభాగాల్లో ఉన్నత ప్రమాణాల వైద్య సేవలు అందిస్తూ, రోగి కేంద్రిత సేవలకు కట్టుబడి పనిచేస్తున్న మణిపాల్ ఆసుపత్రులు -- విజయవాడకు జాతీయ స్థాయిలో పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయి. ఫిబ్రవరి 22న హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబల్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ అవార్డుల ఐదవ విడత కార్యక్రమంలో గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, ప్లాస్టిక్ శస్త్రచికిత్స విభాగాల్లో ఉత్తమ ఆసుపత్రిగా ఎంపిక చేశారు. ఉన్నత స్థాయి వైద్య ఫలితాలు, ఆధునిక సదుపాయాలు, రోగి సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి చెందిన వైద్యులు డాక్టర్ రాజేష్ బతిని, డాక్టర్ రాజేష్ చంద్ర, ప్లాస్టిక్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ ప్రశాంత్, వైద్య అధికారి డాక్టర్ ఉత్తమ్ శర్మ పురస్కారాలను స్వీకరించారు. ఆసుపత్రిలోని సమష్టి వైద్య నైపుణ్యానికి ఇది నిదర్శనంగా నిలిచింది. అదేవిధంగా ఫిబ్రవరి 26న విశాఖపట్నంలో నిర్వహించిన మరో జాతీయ స్థాయి కార్యక్రమంలో క్యాన్సర్ వైద్య సేవలు, మూత్రపిండ మరియు మూత్రవాహిక వైద్య సేవలు, మూత్రపిండ మార్పిడి సేవల విభాగాల్లోనూ ఉత్తమతకు పురస్కా రాలు లభించాయి. క్యాన్సర్ విభాగంలో డాక్టర్ ధర్మేంద్ర కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రవణ్ కుమార్ పురస్కారాన్ని స్వీకరించారు. మూత్రపిండ మరియు మూత్రవాహిక విభాగాల్లో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి శంకర్ పురస్కారాన్ని అందుకున్నారు. ఆసుపత్రి సంచాలకుడు శ్రీ జె. రామాంజనేయ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో అధిక విజయ శాతం, అత్యాధునిక పరికరాలు, కఠినమైన సంక్రమణ నియంత్రణ విధానాలు, రోగులకు సమగ్ర సలహా సేవలు, శస్త్రచికిత్స అనంతరం నిరంతర పర్యవేక్షణ వంటి అంశాలు ఈ గుర్తింపుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సంచాలకుడు మాట్లాడుతూ, ఈ పురస్కారాలు వైద్యుల అంకితభావానికి, రోగుల విశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు. రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది రోగులకు సేవలందిస్తున్న మణిపాల్ ఆసుపత్రులు, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచుతూ సమాజంలో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి







## 4నచలో విజయవాడ విజయవంతం చేయండి

**చిత్తూరు ఫిబ్రవరి 27**

జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో వచ్చే నెల 4 వ తేదీన విజయవాడలో నిర్వహిం చనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం చిత్తూరు నగరంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు చలో విజయవాడకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయరాజ్ మీడియాతో మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, కార్మికబీమా, ఆరోగ్య బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస ్టలందరికి ఏడాదిలో రెండుసార్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల ను పంపిణీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ మాసపత్రికను పునరుద్ధరించాలని, ఉత్తమ ప్రతిభ చూపిన జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చి గౌరవించాలన్నారు. అదే విధంగా సమాచార శాఖను బలోపేతం చేసి అందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, రైల్వే పాసులను పునరుద్ధరించాలని, వివిధ జర్నలిస్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన జర్నలిస్టులకు పింఛను సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, నిరాదరణకు గురైన జర్నలిస్టులకు భరోసా కల్పిస్తూ వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ ... వచ్చే నెల 4 వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా నుంచి 500 మంది పైగా జర్నలిస్టులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( ఏపీ బీజేఏ ) ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీటీడీ ట్రస్టుకు రూ.కోటి విరాళం

**తిరుమల, ఫిబ్రవరి 27**



హైదరాబాద్ కు చెందిన శ్రీమతి రాచమల్లు వెంకట సుజిత అనే భక్తురాలు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ. కోటి విరాళంగా అంది చారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాల యంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## విజయవంతంగా
## ఏపీ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించాం

- శాప్ చైర్మన్ రవి నాయుడు

**విజయవాడ స్పోర్ట్స్, ఫిబ్రవరి 27**



స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా నిర్వహించాం అని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ--శాసన మండలి రెండో విడత స్పోర్ట్స్ పోటీలు అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిశాయని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, మీడియా సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ మూడు రోజుల పాటు మీడియా నిరంతరం అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ, క్రీడా రంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర కీలకమని అన్నారు. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పిలిచి, ఎన్టీఆర్ హయాంలో జరిగిన క్రీడా పోటీల తరహాలో మళ్లీ శాసన సభ్యుల స్థాయిలో క్రీడా సంస్కృతిని తీసుకురావాలని సూచించారని రవి నాయుడు తెలిపారు. ఆ సూచనల మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పదవులను పక్కనబెట్టి పోటీల్లో పాల్గొనడం ప్రజల్లో క్రీడల పట్ల కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. గాయాలైనప్పటికీ ఎవరూ వెనక్కి తగ్గకపోవడం, పోరాట స్ఫూర్తితో ఆడటం ఎంతోమంది యువతకు, తల్లిదండ్రులకు ప్రేరణగా నిలిచిందన్నారు.

శాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ప్రజాప్రతినిధికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఒక్కో శాసన సభ్యుడికి లక్షల్లో ఫాలోవర్లు ఉండటంతో, వారి ద్వారా క్రీడల ప్రాముఖ్యత ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లే అవకాశం ఏర్పడిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో దాగి ఉన్న యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి ఈ పోటీలు ఒక ప్రభావవంతమైన వేదికగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని శాప్ చైర్మన్ రవి నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడాకారులకు సరైన గుర్తింపు, ప్రోత్సాహం దక్కలేదని విమర్శించారు. అయితే ప్రస్తుతం ప్రతి శాసన సభ్యుడు స్వయంగా ముందుకొచ్చి అన్ని రకాల క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్ క్రీడా భవిష్యత్తుకు శుభ సూచకమని అన్నారు. ఈ పోటీల్లో మొత్తం 12 విభాగాల్లో గేమ్స్ నిర్వహించామని, ప్రతి విభాగంలో విజేతలు, రన్నర్స్‌ను పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక చేశామని తెలిపారు. శాప్ చరిత్రలోనే కాకుండా, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఇంత పెద్ద స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారన్నారు. క్రీడల విషయంలో వైసీపీ వైఖరిపై రవి నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో క్రీడలకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, బ్యాట్ పట్టుకుని ఫోటోలు దిగడం తప్ప క్రీడాకారులకు చేసింది ఏమీలేదన్నారు. యార్రాజి జ్యోతి వంటి జాతీయ స్థాయి క్రీడాకారిణికీ కనీస గౌరవం దక్కలేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ క్రీడలకు సౌత్ జోన్ స్థాయిలో ఒక శాశ్వత వేదిక అత్యవసరమని రవి నాయుడు అన్నారు. అందులో భాగంగా విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియం రూపురేఖలను పూర్తిగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఖేలో ఇండియా నుంచి నిధులు మంజూరైనట్లు వెల్లడిస్తూ, మార్చ్ నాలుగో తారీఖు లోబో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. గుంటూరులోనే మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం మరియు ప్రో కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించే స్థాయికి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని, క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని---అవి ఒక భావోద్వేగం, ఒక సంస్కృతి అని రవి నాయుడు అన్నారు. క్రీడలకు సరైన ప్రమోషన్, మద్దతు లభిస్తే రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా విశాఖపట్నంలో త్వరలో సినీ హీరోలు మరియు ఎమ్మెల్యేల మధ్య ప్రత్యేక మ్యాచ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సంపూర్ణ సహకారంతోనే ఈ కార్యక్రమాలన్నీ సాధ్యమవుతున్నాయని స్పష్టం చేశారు. మార్చి 6వ తేదీన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు విద్యా మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని రవి నాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాప్ బోర్డు సభ్యులు సంతోష్ కుమార్ , జగదీశ్వరి , రజనీ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపద్బాంధవం

- మంత్రి కొలుసు పార్థసారథి
- 28 మందికి రూ.14 లక్షల చెక్కులపంపిణీ



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 27** నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 28మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కిందమొత్తం రూ. 14 లక్షల విలువైన చెక్కులను మంత్రిపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఅనారోగ్యంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ఆసుపత్రు ల్లో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపద్బాంధవంగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వంలో సహాయనిధినిర్వీర్యమైందని, కొద్ది మందికే పరిమితమైందని విమర్శించారు. ఎన్డీయే ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నూటికి నూరు శాతం సహాయం అందజేస్తున్నామని స్పష్టం చేశా రు. నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుం బాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక బలంగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గం నలుమూ లల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి, స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తీసుకెళ్లి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తున్నా మని వెల్లడించారు. లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనిపిం చడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతిని ధులు, కూటమి నాయకులు, మండల ప్రముఖులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై విస్తృత చైతన్య సదస్సులు




- ఎన్‌టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు

**విజయవాడ, ఫిబ్రవరి 27 (**

జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) ఆధ్వర్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి మార్గనిర్దేశనంతో ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై విస్తృతంగా అవగాహన సదస్సులు జరుగుతున్నాయని ఎన్‌టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు తెలిపారు. శుక్రవారం సూరంపల్లిలోని సీఐపీఈటీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ శుక్రవారం తిరువూరు, ఎ.కొండూరులో కూడా వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేసే దిశగా సమష్టి కృషి అవసరమన్నారు. ఎంఎస్ఎంఈల స్థాపన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సొంతగా యూనిట్లు స్థాపించి పది మందికి ఉపాధి కల్పించగల స్థాయికి యు వత ఎదగాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకుంటూ పరిశ్రమలు స్థాపించాలని పరిశ్రమల అధికారి ఎం.మధు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ఏడీ ఎస్. బాలసుబ్రహ్మణ్యం, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్లు పి.మనీషా, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంకా శోభారాణికి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు





- మార్చి 1న 'స్త్రీశక్తి అవార్డ్'
- మార్చి 3న మహిళా కీర్తి రత్న అవార్డు ప్రదానం

**విజయవాడ రూరల్, ఫిబ్రవరి 27**

విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన ప్రముఖ కవయిత్రి, రచయిత సంకా శోభారాణి రెండు ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఈ రెండు అవార్డులకు ఎంపిక కావడం విశేషం. సాహిత్య సేవలు, ఆకాశవాణి రచయితగా, తెలుగు ఎన్ఆర్ఐ రేడియో వ్యాఖ్యాతగా అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలు వరించాయి. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వసాహితీ కళావేదిక అందించే 'స్త్రీశక్తి అవార్డ్' కు సంకా శోభారాణి ఎంపికైనట్లు సంస్థ చైర్పర్సన్ కొల్లి రమావతి తెలిపారు. సాహిత్యరంగంలో ఆమె ప్రతిభకు, ఆకాశవాణి రచయితగా, తెలుగు ఎన్ఆర్ఐ రేడియో వ్యాఖ్యాతగా చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు ఆహ్వాన పత్రం ద్వారా తెలియజేశారు. ఈ పురస్కారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మార్చి 1న విజయవాడలోని రాఘవయ్యపార్కు వద్ద ఉన్న బాలోత్సవభవన్ లో జరిగే అందజేయనున్నారు. అదేవిధంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 'మహిళా కీర్తి రత్న అవార్డ్' కు కూడా శోభారాణి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని సంస్థ అంతర్జాతీయ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం సంయు క్తంగా ప్రకటించారు. సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంస్థ సహకారంతో ఈ అవార్డును అందజేయనున్నారు. మార్చి 3న విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. ఇప్పటివరకు 1500కు పైగా కవితలు, అనేక కథలు, కథానికలు రచించిన శోభారాణి అనేక వేదికలపై కవితా పఠనం చేసి సన్మానాలు అందుకున్నారు. సాహిత్యరంగంలో ఆమె కృషి, మహిళా సాధికారతకు చేసిన సేవలకు గుర్తింపుగా వరుసగా రెండు అవార్డులు రావడం విశేషం. ఈ సందర్భంగా సాహిత్యాభిమానులు, స్థానికులు శోభారాణిని అభినందిస్తున్నారు.

## నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది.ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిళ్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

## క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# స్పోర్ట్స్

# అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్?లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్?లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్?ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్?లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్?పై మేనేజ్?మెంట్?కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్?పై మాజీ క్రికెటర్, తన మెంటార్? యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఇన్?స్టాగ్రామ్?లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్?పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్?స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్?లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్?పై కూడా యువీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్?ను అద్భుతంగా ముగించావు' అని హార్దిక్?ను ప్రశంసించగా, 'స్పీడ్?స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్?పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్?కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్? లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని



వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్?లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్?పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్? తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అయితే 'ఏ విధంగా అభిషేక్ మీకు స్లాగర్?గా కనిపిస్తున్నాడు?'. అతని ఆటతీరు గురించి మాట్లాడొచ్చు. కానీ, అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. రీసెంట్?గా జింబాబ్వేతో మ్యాచ్?లో అతడి బ్యాటింగ్ సూపర్' 'తన మెంటార్ యువరాజ్ సింగ్ అని అందరికీ తెలుసు. కానీ యువరాజ్ కంటే అభిషేక్?కే పవర్ ఎక్కువ. తాను బాదిన బంతి ఎంతో దూరం వెళ్తుంది. అయితే, అతడికి స్కిల్స్ లేవని కొందరు అనుకుంటారు. కానీ అభిషేక్ జింబాబ్వేపై తాజా మ్యాచ్?లో అతడు అద్భుతమైన నైపుణ్యం దర్శించాడు' అని అశ్విన్ అభిషేక్?పై ప్రశంసలు కురిపించాడు. అయితే తన వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవ్వడంతో ఆమిర్ ఇప్పటికే దీనిపై సారీ చెప్పాడు. కాగా, ఈ మ్యాచ్?లో టీమ్ఇండియా బ్యాటర్లు హార్దిక్ పాండ్య, ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించారు. ఈ ఇద్దరూ యువరాజ్ సింగ్ రికార్డ్?ను సమం చేశారు. సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్లుగా యువీ రికార్డ్?ను హార్దిక్, ఇషాన్ సమం చేశారు. 2007 ఎడిషన్?లో యువీ 12 సిక్స్?లు బాదగా, ప్రస్తుత టోర్నీలో హార్దిక్, ఇషాన్ ఇప్పటికే చెరో 12 సిక్స్?లు బాదేశారు. ఇంకో సిక్స్? బాదితే యువీ రికార్డ్ బ్రేక్ అవుతుంది. అయితే పొట్టి కప్పులో అత్యధిక సిక్స్?లు బాదిన భారత్ బ్యాటర్?గా రోహిత్ శర్మ టాప్?లో ఉన్నాడు. అతడు 2024లో 15 సిక్స్?లు కొట్టాడు.

## మ్యాచ్‌లో మెరిసిన మిస్టరీ గర్ల్..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా భారత్, జింబాబ్వే మధ్య మ్యాచ్ జరుగుతుండగా.. ఓ అమ్మాయి టీవీ కెమెరాల్లో కనిపించింది. బాలీవుడ్ హీరోయిన్‌ను తలపించేలా ఆ అమ్మాయి ఉండటంతో కెమెరామెన్ పదే పదే ఆ యువతిని చూపించాడు. ఇంకేముందు క్షణాల్లో ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ పూర్తి కాక ముందే ఆ అమ్మాయి నెటిజన్ల క్రష్‌గా మారిపోయింది. ఆమె అందానికి ఫిదా అయిన నెటిజన్లు.. ఆ ఫొటోలను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. పిచ్చెక్కిచ్చే అందమని, ఆమె ముందు బాలీవుడ్ హీరోయిన్ కూడా పనికిరాదని, అందమే అసూయపడేలా ఉందని కవిత్వం చెబుతున్నారు. ఆమె ఎవరో తెలియజేయాలని, ఇన్‌స్టా ఐడీ ఉంటే చెప్పండని ఎక్స్ చాట్‌బాట్ గ్రోక్‌ను గోకుతున్నారు. మరికొందరు మాత్రం కెమెరామెన్‌ను ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులను ఏ మాత్రం నిరుత్సాహపరచరని, ప్రతీ మ్యాచ్‌లో అందాలను చూపిస్తారని కామెంట్ చేస్తున్నారు. నవ్వుతూ ఉన్న ఆమె ఎక్స్‌ప్రెషన్స్ నెటిజన్ల మనసులను దోచేస్తోంది. ఎట్టకేలకు నెటిజన్లు ఈ మిస్టరీ వివరాలను రాబట్టారు. ఆమె పేరు నైనా భాన్. ఆమె క్రికెట్ అభిమాని మాత్రమే కాదు. నటి, ఫిల్మ్ మేకర్, పాడ్‌కాస్టర్. అమెజాన్ ప్రైమ్ వీడియో సిరీస్ 'మేడ్ ఇన్ హెవెన్' లో 'దిల్‌షాద్' పాత్రతో నైనా గుర్తింపు పొందింది. అయితే, నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'క్లాస్' (స్పానిష్ సిరీస్ 'ఎలైట్' భారతీయ అనుకరణ) లో ఆమె పోషించిన 'కోయల్ కల్రా' పాత్ర ఆమె కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ నటనకు ఆమె విమర్శకుల ప్రశంసలతో పాటు అవార్డులను కూడా అందుకుంది. నటనతో పాటు పాడ్‌కాస్టర్‌గా.. లైఫ్ స్టైల్ కంటెంట్ క్రియేటర్‌గా, సింగర్‌గా కూడా రాణిస్తోంది. ఇ ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ నగర్వా, బ్రెస్సింగ్ ముజుర్బాని, మపోసా, సికందర్ రజా తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులు చేసి ఓటమిపాలైంది. బ్రియాన్ బెన్నిట్(59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 92 నాటౌట్)తన జోరు కొనసాగించగా.. కెప్టెన్ సికందర్ రజా(21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/22) మూడే వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, శివమ్ దూబే చెరో వికెట్ తీసారు.





## శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు. గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఏఎఫ్‌పీ నివేదిక, వార్తా సంస్థల సమాచారం ప్రకారం, టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసిన తర్వాత శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టు ప్రదర్శనను రివ్యూ చేయనుంది. ఆ తర్వాత కెప్టెన్ దసున్ షనక, జాతీయ సెలక్టర్లను తొలగించడం వంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కొంతమంది తమ పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. శ్రీలంక హెడ్ కోచ్ సనత్ జయసూర్య, వరల్డ్ కప్ తర్వాత తాను పదవి నుండి తప్పుకుంటానని గతంలోనే ప్రకటించారు. అటువంటి పరిస్థితుల్లో ఈ మెగా టోర్నీ తరువాత టీమ్ మేనేజ్‌మెంట్‌లో భారీ మార్పులు తప్పవని చెప్పవచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన ఓటమి తర్వాత కెప్టెన్ దసున్ షనక తీవ్ర నిరాశకు లోనయ్యాడు. సొంతగడ్డపై తమ ప్రేక్షకుల ముందు ఈ తీరుగా టోర్నమెంట్ నుండి నిష్క్రమించడం అత్యంత అవమానకరమైన విషయమని అంగీకరించారు. జట్టు మంచి ఆరంభాన్ని అందుకున్నప్పటికీ, కీలక సమయాల్లో బౌలర్లు, బ్యాటర్లు ఒత్తిడికి లోనవడంతో ఓటములు తప్పలేదని పేర్కొన్నాడు. ఇకపై ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లపై ఆధారపడటం మానుకోవాలని జట్టుకు సూచించారు. టీ20 వంటి వేగవంతమైన ఫార్మాట్‌లో పాజిటివ్ థింకింగ్, దూకుడు వైఖరి చాలా అవసరం, కానీ ఈ టోర్నమెంట్‌లో జట్టు కొన్నిసార్లు ఆ ఆటతీరును ప్రదర్శించలేకపోయిందని ఒప్పుకున్నాడు.

## భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్?పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్?లో భాగంగా భారత్?తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్?ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్?నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో ముడు వన్డేల సిరీస్?ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.



## అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే రెండోసారి టీ20 ప్రపంచ కప్ అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

## పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్‌కు అశ్విన్ కౌంటర్

టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిది అసూయపడే బ్యాట్ స్వింగ్ అని కొనియాడాడు. అభిషేక్ శర్మ గాలిగాడంటూ పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలకు అశ్విన్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగులతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మను కొనియాడుతూ... మహమ్మద్ అమీర్‌కు కౌంటరిచ్చాడు. 'అభిషేక్ శర్మను 'స్లాగర్'(బంతిని విచక్షణారహితంగా బాదే వ్యక్తి) అని పిలుస్తూ మహమ్మద్ అమీర్ చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా.. మీరు అభిషేక్ ఆట గురించి ఏదైనా చెప్పండి. కానీ అతను మాత్రం స్లాగర్ కాదు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరైనా అసూయపడేంత గొప్ప బ్యాట్ స్వింగ్ అతని సొంతం. యువరాజ్ సింగ్ అతని మెంటార్ అని మనందరికీ తెలుసు. అభిషేక్ బ్యాట్ స్వింగ్ యువరాజ్ కంటే మెరుగ్గా ఉంటుంది. అంతకంటే మంచి బ్యాట్ స్వింగ్‌ను మనం ఊహించలేం. అభిషేక్ బంతిని బాదినప్పుడల్లా అది చాలా దూరం వెళ్తుంది. అందుకే ప్రజలు అతన్ని పొరపాటున స్లాగర్ అనుకోవచ్చు. అభిషేక్ చేస్తున్న ఒకే ఒక్క తప్పు ఏంటంటే .. ప్రతి బంతిని ఎదుర్కోవడంలో అతిగా దూకుడు ప్రదర్శించడం.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అభిషేక్ శర్మ తన బ్యాట్‌తో విమర్శకుల నోళ్లు మూయించాడని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కొనియాడాడు.

# రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతి

టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పొందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్?కు రింకూ దూరమయ్యారు. ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్?ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్?లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్ను ఆ మ్యాచ్?లో ఓపెనింగ్ చేశాడు. రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్? డెలివరీ మ్యాన్?గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్?పై ఉన్న ఆసక్తి గమనించి



అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డారని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ఈ విషయంపై రింకు మాజీ కోచ్? మసూద్ అమిని స్పందిస్తూ ఖాన్చంద్ సింగ్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నాడని, అనారోగ్యం చివరి దశలో ఉందని చెప్పారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కాలేయ క్యాన్సర్?తో బాధపడుతున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా ఆయన వెంటిలేటర్పై ఉన్నారు" అని అమిని అప్పట్లో చెప్పారు. కాగా, గతేడాది జూన్? 8న రింకు సింగ్ సమాజ్? వాది పార్టీ ప్రియ సరోజ్?తో నిశ్చితార్థం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే లోక్?సభకు ఎంపీగా ఎన్నికైన వారిలో పిరయా సరోజ్? ఒకరిగా నిలిచారు. అయితే వీరి వివాహం మూడు నెలల్లో జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం వీరి వివాహం 2026 జూన్?లో జరిగే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఇదే సమయంలో రింకు తండ్రి అనారోగ్యంతో మరణించడంతో పెళ్లి మరింత వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు రింకు కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నారు. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో రింకు దృఢంగా నిలవాలని కోరుకుంటున్నారు. పరిస్థితులు అన్నీ సర్దుమణిగిన త్వరగా జట్టు?తో కలిసి మరిన్ని మ్యాచ్?లు ఆడాల్సిందిగా సోషల్? మీడియాలో కామెంట్స్? ద్వారా తెలుపుతున్నారు. రింకు వరల్డ్‌కప్‌లో బ్యాటింగ్ విషయంలో మిశ్రమ ఫలితాలు అందుకున్నాడు. ఐదు ఇన్నింగ్స్‌లో మొత్తం 24 పరుగులు మాత్రమే చేశారు, అందులో రెండు సార్లు ఔట్ కాకుండా నిలిచాడు. ప్రస్తుతం గణంకాల ప్రకారం రింకు సింగ్? భారత టీ20 జట్టులో కీలక ఆటగాడుగా కొనసాగుతున్నారు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?లో 45 మ్యాచ్?లు, 665 పరుగులు, 155.74 స్ట్రైక్ రేట్?ను సంపాదించాడు. ఐపీఎల్? ఫార్మాట్?లో 59 మ్యాచ్లు, 1099 పరుగులు, 145.18 స్ట్రైక్? రేట్? సంపాదించాడు.

# విశ్వజ

## కీళ్ళవాతం, గౌట్ నుండి కాపాడే,
# యూరిక్ యాసిడ్ తగ్గించే కూరగాయలు ఇవే



యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగితే కీళ్ళ వాతం, గౌట్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. భారతదేశంలో కొన్ని కూరగాయలు ఈ స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడతాయి. మీ ఆహారంలో ఆకుకూరలను, కూరగాయలను చేర్చడం ద్వారా యూరిక్ యాసిడ్ ను తగ్గించడంతో పాటు మరియు మెరుగైన ఆరోగ్యాన్ని ప్రోత్సహించవచ్చు. ఆకుకూరలు.. పాలకూర, మెంతికూర, తోటకూర పోషకాలతో నిండి యూరిన్ లు తక్కువగా ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి చూస్తున్న వారికి ఈ ఆకుకూరలు లాభదాయకంగా ఉంటాయి. అవి యూరిక్ యాసిడ్ ను తగ్గించడానికి దోహదం చేస్తాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి.

కీరదోస... యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కూరగాయలు ఎంతగానో ఉపయోగపడతాయి. యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కీర దోసకాయ బాగా ఉపయోగపడుతుంది. కీర దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీ శరీరం నుండి టాక్సిన్స్ ను తొలగించడానికి దోహదం చేస్తుంది. అంతేకాదు ఇందులో ఉండే నీటి మొత్తం యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తుంది.

క్యారెట్లు.. యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో క్యారెట్ ఎంతో బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్లు యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి. అవి జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి ఆరోగ్యకరమైన యూరిక్ యాసిడ్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి. క్యారెట్లను ముడిగా లేదా వండిన రూపంలో తీసుకోవడం మీ ఆహారానికి సానుకూలంగా తోడ్పడవచ్చు. టమోటా.. టమోటాలు ప్యూరిన్లలో తక్కువగా మరియు విటమిన్ %జ%లో ఎక్కువగా ఉంటాయి. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి వివిధ వంటకాలలో చేర్చబడవచ్చు. తద్వారా వారి యూరిక్ యాసిడ్ తీసుకునే వారిని పర్యవేక్షించే వారికి అనువైన ఎంపిక అవుతుంది. కాకరకాయ దాని ఔషధ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది కాలేయాన్ని డిటాక్సిఫై చేయడంలో మరియు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరకాయను ఆహారంలో చేర్చడం అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడుతున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది బీన్స్ ఫైబర్ యొక్క మంచి మూలకం. బీన్స్ యూరిక్ యాసిడ్ స్థాయిలను నిర్వహించడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. రోజువారి ఆహారంలో బీన్స్ ను చేర్చుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయి నిర్వహణ సాధ్యపడుతుంది.



## భరించలేని నోటి దుర్వాసన.. కారణాలివే..
# తగ్గించుకోండిలా!

నోటి దుర్వాసన ఇది చాలా చిరాకు కలిగించే సమస్య. ఇది చాలా చిన్న సమస్య అనిపించినా, ఇది సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఇబ్బందికరంగా అనిపించే సమస్య. నోటి దుర్వాసన దంతాలను సరిగ్గా శుభ్రం చేయకపోవటం కారణంగా వస్తుంది. దంతాలను సరిగా శుభ్రం చేయకపోవటం కారణంగా నోట్లో చెడు బ్యాక్టీరియా తయారవుతుంది. అది నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఇక చిగుళ్ళ సమస్యలు కూడా నోటి దుర్వాసనకు కూడా కారణం అవుతుంది. నోటి దుర్వాసన వీటి వల్లే తినే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని రకాల ఆహారాలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయలు, కాఫీ, ఆల్కాహాల్ వంటివి కూడా నోటి దుర్వాసనకు కారణంగా చెప్పవచ్చు. నోట్లో లాలాజలం తక్కువగా ఉత్పత్తి అయినప్పుడు కూడా నోరు దుర్వాసన వస్తుంది, అంతేకాదు కొన్ని రకాల అనారోగ్య కారణాలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఈ అనారోగ్య సమస్యలు ఉన్నా నోటి దుర్వాసన డయాబెటిస్, సైనస్ ఇన్ఫెక్షన్, గొంతు ఇన్ఫెక్షన్, జీర్ణ సమస్యలు, లేదా కొన్ని మందులు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. పొగతాగడం కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. దంతాలకు సంబంధించిన సమస్యలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఇక నోటి దుర్వాసనను తగ్గించటానికి ప్రతీ ఒక్కరూ రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవాలి. నాలుకను క్లీన్ చేసుకోవాలి. తగినంత నీటిని తాగాలి. నోరు దుర్వాసన రావొద్దు అంటే ఇవి తినొద్దు నోరు ఆరోగ్యం కోసం చెక్కెర ఆహారాలను ఎక్కువ తీసుకోకండి. ఉల్లి, వెల్లుల్లి వంటి ఆహారాలను తీసుకుంటే నోరు దుర్వాసన వస్తుంది కనుక జాగ్రత్త. నోరు పొడిబారకుండా నీరు తాగండి. లాలాజల ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నోటి ఆరోగ్యం కోసం ప్రతీ ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించాలి. నోటి దుర్వాసన రాకుండా వైద్యులను సంప్రదించండి దంత సమస్యలు, చిగుళ్ళ సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలి. జీర్ణ సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు అనుమానం ఉంటే కూడా నోటి దుర్వాసన వచ్చే అవకాశం ఉంటుంది. కనుక వైద్యులను సంప్రదించటం మంచిది.

## రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..
# మీ గుండెకు డోకా లేదు!

పిస్తా పప్పులు.. చూడటానికి చిన్నగా, ముట్టుకుంటే గట్టిగా ఉన్నా, వీటిలో బోలెడన్ని పోషకాలు దాగున్నాయి. ఇవి రుచిగా ఉండటమే కాదు, మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పిస్తాలో ఉన్నాయి రోజూ గుప్పెడు పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..

పోషకాల గని: పిస్తా పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కండరాల నిర్మాణానికి, శరీర ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. పిస్తా పప్పుల్లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది. ఈ పప్పులో ఇవి దండిగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పిస్తాలో ఉంటాయి. విటమిన్ బి6, థయామిన్, విటమిన్ ఇ వంటి విటమిన్లు పిస్తాలో లభిస్తాయి. ఇవి శరీరంలోని వివిధ అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, కాపర్ వంటి ఖనిజాలు పిస్తాలో ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హానిని తగ్గించే యాంటీఆక్సిడెంట్లు పిస్తాలో పుష్కలంగా ఉంటాయి.

గుండెకు మేలు: పిస్తా పప్పులు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పుల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. పిస్తాలోని యాంటీఆక్సిడెంట్లు కూడా మధుమేహం వల్ల కలిగే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయం: పిస్తా పప్పుల్లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు



నిండిన భావన కలిగి, ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. తద్వారా తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. పిస్తా పప్పుల్లో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిశుక్లం, వయసు సంబంధిత మచ్చల క్షీణత వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి . పిస్తాలోని విటమిన్ ఇ, ఫోలేట్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. "వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!" చర్మ సౌందర్యం: పిస్తా పప్పుల్లోని విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మంపై ముడతలు, మచ్చలను తగ్గించి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. పిస్తా పప్పుల్లోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వీటిని మితంగా తీసుకోవడం మంచిది. ఎందుకంటే వీటిలో కేలరీలు కూడా ఎక్కువే ఉంటాయి. రోజుకు గుప్పెడు (సుమారు 30 గ్రాములు) పిస్తా పప్పులు తింటే సరిపోతుంది.

# మార్కెట్

## పసిడి రుణాలకు కళ్లెం.. నిబంధనలను కఠినతరం చేయనున్న రిజర్వుబ్యాంక్!

పసిడి రుణాలకు కళ్లెం వేయడానికి రిజర్వుబ్యాంక్ సిద్ధమవుతున్నది. ఇబ్బడిముబ్బడిగా తీసుకుంటున్న గోల్డ్ లోన్లకు చెక్ పెట్టడానికి త్వరలో కఠిన నిబంధనలను అమలులేకి తేవాలని చూస్తున్నది. ఇందుకు సంబంధించి బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థలు జారీ చేస్తున్న గోల్డ్ లోన్లపై నిఘా పెట్టాలని సూచించింది. గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఈ నిధులను దేనికి వినియోగిస్తున్నారు.. అసలు బంగారం వారిదేనన్న దానిపై పూర్తి వివరాలు సేకరించాలని బ్యాంకులకు సూచించింది. గడిచిన ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతానికి పైగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సెంట్రల్ బ్యాంక్.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే రుణాలు అత్యధికంగా తీసుకుంటున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీసుకున్న రుణాలు వారు దేనికి వినియోగిస్తున్నారన్న విషయంపై మానిటర్ చేయాలని సూచించింది. రుణాలు తీసుకున్నవారి కుటుంబ వివరాలు, పసిడి వారిదేనా లేకపోతే ఇతరవారు వీరిపై తీసుకుంటున్నారా అనేదానిపై సమాచారం సేకరించాలని పేర్కొంది. ఇటీవలకాలంలో తమవద్ద ఉన్న బంగారాన్ని వేరేవారి పేరుమీద తీసుకొని ఇతర పెట్టుబడులు పెడుతున్నారనే సమాచారం ఆధారంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. ఒకవేళ తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించనియెడల ఈ బంగారాన్ని వేలం వేసే అవకాశం ఉంటుంది.

### ఆరు నెలల్లో 50 శాతం వృద్ధి

పసిడి తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరగడంతో సెంట్రల్ బ్యాంక్ ఆందోళన వ్యక్తంచేసింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు పసిడి రుణాలు 50 శాతం పెరిగాయి. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్‌లో గోల్డ్ లోన్లకు అత్యధిక మంది ఆకర్షితులవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఎన్‌బీఎఫ్‌సీల గోల్డ్ లోన్లపై పరిమితులు విధించిన విషయం తెలిసిందే. గడిచిన 12 నుంచి 16 నెలల మధ్యకాలంలో నాన్-బ్యాంకింగ్ సంస్థలు జారీ చేసిన గోల్డ్ లోన్లపై ఆర్బీఐ ఆడిటింగ్ నిర్వహించగా, దీంట్లో ఎన్నో అనుమానాలు తలెత్తాయని, తీసుకున్నవారిలో సగానికి పైగా మంది వేరే అవసరాలకు వినియోగించారనే అనుమానం వ్యక్తంచేసింది.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?..
# ఒక్కసారి ఆలోచించండి!

హైదరాబాద్ : మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు (%+శీశ్రీ న రాశ్మీఅ%) ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు. ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా



రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు.

నిబంధనల్లో కీలక అంశాలు

లోన్-టు-వాల్యూ (%ూఃఎ%) నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.

ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ

గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి**

**ఇక వేగలేనంటూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు**

**రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు**



చెన్నై,ఫిబ్రవరి27 : తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ - త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

**ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు జరపాలి**

**మీడియాతో అరవింద్ కేజ్రీవాల్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 : ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీబీఐ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు. ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

## రెండేళ్ల తరవాత మరోమారు వివేకా హత్యకేసు విచారణ

కడప,ఫిబ్రవరి27 : మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో రెండేళ్ల తర్వాత సీబీఐ మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్‌కుమార్, భరత్‌కుమార్ యాదవ్ సోదరుడు మహేంద్ర యాదవ్‌ను విచారణకు రావాల్సిందిగా ఇప్పటికే నోటీసులు ఇచ్చింది. తాజాగా కడప జిల్లా పులివెందుల పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సీబీఐ అధికారులు వారిని విచారించనున్నారు. మహేంద్ర యాదవ్ విచారణకు హాజరు కాగా.. కిరణ్ యాదవ్ సాయంత్రం 4 గంటలకు విచారణకు రానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సుప్రీం కోర్టు సూచనల మేరకు కిరణ్ యాదవ్- అర్జున్‌రెడ్డి మధ్య జరిగిన కాల్ డేటాపై సీబీఐ విచారణ చేయనుంది. వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటలకే అర్జున్ రెడ్డికి కిరణ్ యాదవ్ వాట్సాప్ కాల్ చేశాడు. వీరిద్దరి ఫోన్ సంభాషణపై సీబీఐ అధికారులు విచారణ చేయనున్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో వీరిద్దర్నీ సీబీఐ అధికారులు ప్రశ్నించారు.

## ఆయేషా అవశేషాల ఖననం

విజయవాడ,ఫిబ్రవరి27 : 2007లో హత్యకు గురైన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా అవశేషాలను తల్లిదండ్రులకు అధికారులు అప్పగించారు. వీటిన తెనాలిలో ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలుదేరిన ఆయేషా తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని, నేరుగా తెనాలి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తన బిడ్డను అన్యాయంగా చంపేశారని ఆయేషా తల్లి శంషాద్ బేగం ఆరోపించారు. 19 ఏళ్లుగా పోరాటం చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దేవుడే దోషులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నట్లు చెప్పారు. చివరకు తెనాలిలో వాటిని ఖననం చేశారు.

## ఆంధ్రా వర్సిటీకి పూర్వ వైభవం తేవాలి

**ఎమెల్యే గణబాబు వినతి**

అమరావతి,ఫిబ్రవరి27 : ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఉన్న చారిత్రక ప్రాముఖ్యతతోపాటు దాని పూర్వ వైభవాన్ని కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఏయూ ప్రాముఖ్యతను కాపాలన్నారు. సి.వి. రామన్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహానుభావుల వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని, యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో యూనివర్శిటీ రాజకీయ అడ్డాగా మారిందని, దీనివల్ల విద్యాసంస్థ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీలో రాజకీయ జోక్యం లేకుండా చేసి, విద్యా ప్రమాణాలను పునరుద్ధరించాలన్నారు. గత 18 ఏళ్లుగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 93 మందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. వీరిలో చాలామంది పదవీ విరమణకు దగ్గరగా ఉన్నందున, వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ÷ఎమారు 400 నుంచి 500 మంది గెస్ట్ ఫ్యాకల్టీ కేవలం రూ.15 వేలకే పనిచేస్తున్నారని తెలిపారు. వారి ఆర్థిక ఇబ్బందులను గమనించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని విన్నవించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని, ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. యూనివర్శిటీ అభివృద్ధికి, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## స్టీల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన నారాయణ

అమరావతి,ఫిబ్రవరి27 : ఉండవల్లిలోని స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. సీడ్ యాక్సిస్ రోడ్డును పాత గుంటూరు హైవేకు కలిపేలా ప్రభుత్వం స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపడుతోంది. ఈ పనులను పరిశీలించిన మంత్రి.. కాంక్రీట్ పిల్లర్లపై స్టీల్ గడ్డర్ల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 88 గడ్డర్లకు గానూ 20 గడ్డర్లు పూర్తయ్యాయని ఇంజినీర్లు తెలిపారు. స్టీల్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి వారికి సూచించారు.

## చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**మృతికి పలువురు ప్రముఖులు సంతాపం**

హైదరాబాద్,ఫిబ్రవరి27 : చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్విద్యాలంయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

## బిఆర్‌ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

**క్యాతనపల్లిలో రౌడీయిజం చేసిన బాల్క సుమన్**

**హింసకు తామెప్పుడూ వ్యతిరేకం: మంత్రి వివేక్**

మంచిర్యాల,ఫిబ్రవరి27 : ఇప్పటి వరకు ఏ ఒక్క బీఆర్‌ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్తుంటే మమ్మల్ని అడ్డుకుని బీఆర్‌ఎస్ నాయకులు దాడులు చేశారని ఫైర్ అయ్యారు. బాల్క సుమన్ ట్రాఫిక్ కోన్‌ను మా కార్లపై విసిరాడని.. కావాలనే మాపై ఉద్దేశ్యపూరితంగా దాడులు చేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన దాడి ఘటనపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. కావాలనే బీఆర్‌ఎస్ నాయకులు మాపై ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేశారన్నారు. బీఆర్‌ఎస్ నాయకుల దాడిలో ఒక కానిస్టేబుల్‌కు తల పగిలి తీవ్ర గాయాలు అయ్యాయని.. అలాగే కాంగ్రెస్ కార్యకర్త కూడా గాయపడ్డారని తెలిపారు. శుక్రవారం చెన్నూరులో మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్నానని నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే హక్కును బాల్క సుమన్ హరించారని.. ఈ సారి ఎలాంటి బెదిరింపులకు పాల్పడకుండా ప్రజా పాలనను నడిపించామన్నారు. నేను ఎప్పుడు వయిలెన్స్‌ను ప్రోత్సహించనన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణుల దాడిలో కానిస్టేబుల్?కు తీవ్ర గాయాలు కావడంతోనే బాల్క సుమన్?ను అరెస్ట్ చేశారని.. కానీ ఇందులో నా పాత్ర ఉందని బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన బాల్క సుమన్ ఒక ఎమ్మెల్యేపై స్వయంగా దాడి చేయడం సిగ్గు చేటన్నారు. హరీష్ రావు, కేటీఆర్ జైలుకు వెళ్లి సుమన్ పరామర్శిస్తున్నారు.. అంటే వారు దాడులను ప్రోత్సహిస్తున్నారనే అర్థమన్నారు. చట్టవ్యతిరేక పనులు ఎవరూ చేసిన చట్టం తన పని తాను చూసుకుంటుందని పేర్కొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు

**7.8శాతం వృద్ధి రేటు నమోదు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 : 2025-26 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశ ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. గతేడాది 7.4శాతం కన్నా పెరిగినట్లు కేంద్రం శుక్రవారం తెలిపింది. నూతన జిఎస్‌టి సిరీస్ ప్రకారం ఆర్థిక అంచనాల కోసం 2022-23ని బేసిక్ ఇయర్‌గా తీసుకున్నట్లు తెలిపింది. గతంలో ఇది 2011-12గా ఉండేది. ÷ఔతన సిరీస్ ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 7.6శాతంగా అంచనా వేసినట్లు గణాంకాల మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది జనవరిలో అంచనా విడుదలైన అంచనాల ప్రకారం.. ఇది 7.4శాతంగా ఉంది. 2025-26 జులై-సెప్టెంబర్ కాలానికి వృద్ధి రేటును 8.2శాతం నుండి 8.4శాతానికి పెంచారు. అయితే మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటును 7.8శాతం నుండి 7.6శాతానికి తగ్గించారు.

## నటుడు సంజయ్‌దత్‌తో లోకేశ్ భేటీ

అమరావతి,ఫిబ్రవరి27 : ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా వెల్లడించారు. సంజయ్ దత్‌ను కలవడం ఆనందంగా ఉందని, ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా రూపొందించిన పుస్తకాన్ని సంజయ్‌కు అందచేశారు.

## ఆప్కోలో డిజిటిలైజేషన్ విధానం

**స్కోచ్ అవార్డు సాధించినట్లు మంత్రి వెల్లడి**

అమరావతి,ఫిబ్రవరి27 : ఆప్కోలో డిజిటిలైజేషన్ విధానం అమలుకు స్కోచ్ అవార్డు లభించిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివఅద్ధికి పెద్ద పీట వేస్తూ వస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థికభరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలుతో పాటు వారికి ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంట్లు తెలిపారు. ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నా మన్నారు. ఈ క్రమంలో ఆప్కోలో డిజిటిలైజేషన్ చేపట్టామని తెలిపారు. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో డిజిటల్ విధానాలను ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్‌కు స్కోచ్ అవార్డు లభించిందని తెలిపారు. గతేడాది రాష్ట్రంలో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు ఏడు ఓడీ ఓపీ అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ÷-జెడెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 19వ తేదీన అసెంబ్లీ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు ఈ స్టాళ్లను ప్రారంభించారని తెలిపారు. ప్రఖ్యాతగాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టినట్లు పేర్కొన్నారు. ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్న చేనేత చీరలు, షర్ట్‌లు, మోడి జాకెట్ల కొనుగోలుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి అనుచరులు, అధికారులు ఆసక్తి చూపారన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన స్టాళ్లలో రూ. 35 లక్షలకు పైగా అమ్మకాలు జరిగాయన్నారు.

## జీడిపప్పు పరిశ్రమ దెబ్బతింటోంది

**క్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలి**

**శు సంవర్థక, వ్యవసాయశాఖపై చర్చలో సభ్యులు**

అమరావతి,ఫిబ్రవరి27 : ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన ఒంగోలు జాతి పశు సంపద నశించిపోతోందని, దీన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో ఫొటోల్లో చూసుకోవడం తప్ప పశువులు కనిపించవని విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అసెంబ్లీలో పశుసంవర్థకశాఖ, ఫిషరీస్ డిమాండుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రసుత్తం 3000 వేలకు మించి పశువులు లేవని అన్నారు. వీటిని బ్రెజిల్ అభివృద్ధి చేసుకుంటోందని, ఆదేశ ఆర్థిక వ్యవస్థలో ఒంగోలు జాతి పశువులు కీలకంగా ఉన్నాయని తెలిపారు. దేశం నుండి అక్రమ రవాణా దీనికి ప్రధాన కారణంగా ఉందని వివరించారు. ఇక్కడ నుండి కొల్‌కతా అక్కడ నుండి బంగ్లాదేశ్ వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. వీటిని నివారించాలని, దీనికోసం జియో ట్యాగింగ్ చేపట్టాలని సూచించారు. అలాగే టిటిడికి ఒంగోలు జాతి పశు సంరక్షణ అప్పగిస్తే సొంతంగానే నెయ్యి ఉత్పత్తిచేసుకునే స్థాయికి చేరుకుంటుందని, విమర్శలూ ఉండవని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండోస్థానంలో ఉందని, కూటమి 20 నెలల పాలనలో 140 మంది రైతులు మాత్రమే ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. బబ్బిలి ఎమ్మెల్యే రావు వెంకట శ్వేతాచలపతి కుమారకృష్ణ రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకపోతే పశు సంపదను కాపాడుకోలేమని అన్నారు. అలాగే మొక్కజన్నపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అగ్రిఫార్మ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గంజాయి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చిందని, వ్యవసాయం దెబ్బతిందని అన్నారు. ఎరువులు పురుగుమందుల వాడకం పెరిగిందని, దీనివల్ల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉందని అన్నారు. పంజాబ్ నుండి ఢిల్లీకి ఒక రైలు వెళుతుందని, అందులో ఎక్కువమంది క్యాన్సర్ రోగులే ఉంటారని అన్నారు. అటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయంలో కూలీల కొరతను నివారించేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించాలని అన్నారు. మొక్కజన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ జీడిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దిగుమతి చేసుకున్న జీడిపప్పుకు ప్రాసెసింగ్ చేస్తున్నామని, అదే ప్రాసెసింగ్ ఎగుమతిదారులు ఏర్పాటు చేసుకుంటే శ్రీకాకుళం జీడిపప్పు పరిశ్రమ దెబ్బతినిపోతుందని అన్నారు. జీడిపప్పువల్ల రూ.2000 కోట్ల రెవెన్యూ వస్తోందని తెలిపారు.

## 93 వేల మంది చేనేత కార్మికులకు పెన్షన్

**నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సవిత**

అమరావతి,ఫిబ్రవరి27 : వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలతో పాటు అండగా నిలుస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమంపై అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సవిత సమాధానమిచ్చారు. వైసీపీ హయాంలో చేనేత సంక్షేమ పథకాలు రద్దు చేశారని.. థ్రిఫ్ట్ నిధులను నిలిపివేశారని ఆరోపించారు. ప్రస్తుతం 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులందరికీ నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. 93 వేల మంది చేనేత కార్మికులు ఈ పెన్షన్ పొందుతున్నారని మంత్రి వివరించారు. ఏప్రిల్ నుంచి పవర్ లూం, హ్యాండ్ లూంలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నామన్నారు. ముడి సరుకు సరఫరాపై 15 శాతం రాయితీ ఇస్తున్నామని, ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద చేనేతలకు 10 అవార్డులు వచ్చాయని చెప్పారు. వైసీపీ హయాంలో కేంద్రం నుంచి అప్కో పేరిట రూ.120 కోట్లు తెచ్చి దారి మళ్లించారని, దీనివల్ల చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారని మంత్రి సవిత సభలో తెలియజేశారు.

## రాజస్థాన్‌లో మూడు నగరాల పేర్లు మార్పు

**మౌంట్ అబూ ఇకనుంచి అబూరాజ్**

జైపూర్,ఫిబ్రవరి27 : మూడు ప్రముఖ నగరాలు, పట్టణాల పేర్లను మారుస్తున్నట్టు రాజస్థాన్ ప్రభుత్వం శుక్రవారంనాడు ప్రకటించింది. ప్రఖ్యాత హిల్‌స్టేషన్ మౌంట్ ఆబూ ఇక నుంచి ఆబూ రాజ్‌గా పేరుమార్పు సంతరించుకుంటుంది. జహాజ్‌పూర్ పేరు యజ్ఞపూర్‌గా, కామా పేరు కామవన్‌గా మారనున్నాయి. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారంనాడు ఈమేరకు ప్రకటించారు. రాజస్థాన్‌లోని ఏకైక హిల్‌స్టేషన్‌గా మౌంట్ ఆబూకు పేరుంది. ఆరావళి పర్వత శ్రేణిలోని మౌంట్ ఆబూ ప్రధాన పర్యాటక కేంద్రంగా టూరిస్టులను ఆకర్షిస్తోంది. చల్లటి వాతావరణం, నదులు, సరస్సులు, జలపాతాలు, పచ్చని వాతావరణంతో ఏడాదంతా విజిటర్లను అహ్లాదపరుస్తోంది. అలాగే, భిల్వారా జిల్లాలోని జహాజ్‌పూర్ సంస్కృతి, మత ప్రాధాన్యత కలిగిన చారిత్రక పట్టణం. రాజపుత్రుల కాలం నాటి పురాతన ఆలయాలు, మెట్లబావులు, వారసత్వ కట్టడాలు ఎన్నో ఈ ప్రాంతంలో ఉన్నాయి. కాగా, భరత్ జిల్లాలోని కామా పట్టణం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. బ్రజ్ ప్రాంతంలో భాగంగా శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన ప్రదేశంగా ఇది ప్రసిద్ధి చెందింది.



## దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


# కామెడీలో కథాత్మక జోడింపు

### విష్ణు విన్యాసం మూవీ

శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే




కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.



## విరోష్ జంట పోస్టులకు
# మిలియన్లకొద్దీ వ్యూస్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.




## ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు

### కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్

క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.
విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.





## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.



## డింపుల్ హయతికి
# కలసి వచ్చేనా ?

సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'గల్ఫ్'మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయంలోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ 'రామబాణం'సినిమాలో చివరిగా నటించిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో 'ఖిలాడీ' (ఐఠత్గి÷జీటతి) మూవీలో నటించింది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపుల్ ఆడియెన్స్ ను మెప్పించినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత వచ్చిన 'రామబాణం' కూడా నిరాశకే గురిచేసింది. దాంతో ఇప్పుడు అమ్మడి ఆశలన్నీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా మీదనే ఉన్నాయి. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఒక వేళ హిట్ అయితే... కెరీర్ ఇంకొంతకాలంగా సాఫీగా సాగిపోతోంది. లేకపోతే ఇక కష్టమే. ఎందుకంటే... గడిచిన ఏడెనిమిదేళ్ళలో డింపుల్ తెలుగుతో పాటు తమిళ, హిందీ చిత్రాల్లో నటించింది. బట్ ఎందుకో అక్కడ కూడా తనదైన మార్క్ చూపించలేక పోయింది. సో... 'భక్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీ డింపుల్ కెరీర్ కు లిట్మస్ టెస్ట్ అనుకోవాల్సి ఉంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787